విజయవాడ వార్త




# 7న ఇందిరాగాంధీ స్టేడియంలో 'జయహో బిసి మహాసభ'

**అమరావతి, డిసెంబర్ 1, ప్రభాతవార్త ప్రతినిధి:** వైకాపా ఆధ్వర్యంలో డిసెంబర్ 8న చేపట్టాలనుకున్న బిసిల ఆత్మీయ సదస్సు ను ఒక రోజు ముందుగానే నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నామని పార్టీ పార్లమెంటరీ నేత , ఎంపి విజయసాయిరెడ్డి తెలిపారు. గురువారం విజయవాడలో ఇందిరాగాంధీ స్టేడియంలో ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం జరిగిన సమావేశంలో జయహో బిసి మహా సభ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈసందర్భంగా బిసినేతలు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఎంపి



విజయసాయిరెడ్డి మాట్లాడుతూ, 7వ తేదీ ఉదయం 8 గంటలకు మొదలయ్యే ఈ సమావేశం సాయంత్రం వరకు కొనసాగు తుందన్నారు. మధ్యాహ్నం 12 గంటలకు సిఎం జగన్‌మోహన్‌రెడ్డి కీలక ప్రసంగం చేయనున్నారని తెలిపారు. రాబోయే రోజుల్లో జోనల్ వారీగా బిసి సమావేశాలు నిర్వహించనున్నట్టు తెలిపారు. ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి మాట్లాడుతూ, డిక్లరేషన్‌లో పొందుపరిచిన అంశాలతోపాటు చెప్పని కొత్త అంశాలను కూడ చేర్చి సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్నారని అన్నారు. మంత్రులు చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ ,బొత్స సత్యనారాయణ,





బూడి ముత్యాలనాయుడు, జోగి రమేష్, రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకటరమణ, మార్గాని భరత్ తదితరులు హాజరయ్యారు.

## స్పెషల్ సమ్మరీ రివిజన్2023 క్లైయిమ్‌లను వెంటనే పరిష్కరించాలి

### సమీక్షా సమావేశంలో గుంటూరుజిల్లా కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి

**గుంటూరు, డిసెంబర్ 1, ప్రభాతవార్త ప్రతినిధి:** జిల్లాలో స్పెషల్ సమ్మరీ రివిజన్2023కు సంబంధించి క్లైయిమ్‌లను వెంటనే పరిష్కరించేందుకు ఈఆర్వోలు, ఏఈఆర్వోలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి అదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని విసి సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి, సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి, తెనాలిసబ్‌కలెక్టర్ గీతాంజలి శర్మ, నగరపాలక సంస్థ కమిషనర్ కీర్తి చేకూరితో కలిసి స్పెషల్ సమ్మరీ రివిజన్ 2023పై ఈఆర్వోలు, నియోజకవర్గ కేంద్రాల్లో ఏఈఆర్వోలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. ఎస్ఎస్ఆర్ 2023 డ్రాఫ్ట్ ఓటర్ల జాబితా పబ్లికేషన్‌కు ముందు




దరఖాస్తు చేసుకున్న ఓటరు క్లెయిమ్‌లు కొన్ని నియోజకవర్గాల్లో ఇప్పటికీ పెండింగ్‌లోనే ఉన్నాయని, వెంటనే వాటిని పరిష్కరించాలన్నారు. డ్రాఫ్ట్ ఓటర్ల జాబితా పబ్లికేషన్ తర్వాత వచ్చిన క్లైయిమ్‌లను ఎప్పటికపుడు బిఎల్వోలకు ఎండార్స్ చేసి వెరిఫై చేయించాలన్నారు. ఈపీ రేషియో ఎక్కువగా ఉన్న నియోజకవర్గాల్లో మరణించిన వారి ఓట్లు, పర్మినెంట్‌గా వలస వెళ్లిన వారి ఓట్లు ఎక్కువగా ఉన్నట్టు గుర్తించటం జరిగిందని, వీటికి సంబంధించి నిబంధనల ప్రకారం ఫారం 7లు దరఖాస్తు చేయించి వెరిఫై చేసి చర్యలు తీసుకోవాలన్నారు.. యువ ఓటర్లను చేర్పించేందుకు విద్యాసంస్థల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ఓటర్ల నమోదుకు దరఖాస్తులు స్వీకరించాలన్నారు.. నూతనంగా నియమించిన బిఎల్వోలకు ప్రాథమిక విధులు, ఓటరు పాఠాలు తదితర అంశాలపై మండలస్థాయిలో వెంటనే అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఎస్ఎస్ఆర్ 2023కు సంబంధించి ఎన్నికల కమిషన్ జారీ చేసిన అన్ని ప్రక్రియలు నిర్దేశిత సమయంలో పూర్తయేలా నిరంతరం అప్రమత్తంగా ఉండి ఈఆర్వోలు,ఏఈఆర్వోలు క్షేత్రస్థాయిలోని బిఎల్వోలతో నిరంతరం పర్యవేక్షించి అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి కె.చంద్రశేఖరరావు,డిప్యూటీ కలెక్టర్లు మోవిడి వాణి, సాయిశ్రీ, ఈఆర్వోలు ఆర్డీఓ ప్రభాకరరెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లలితా, నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ పి.రోజా, డిఆర్డీఏ పీడీ హరిహరనాథ్, ఏఈఆర్వోలు, తహశీల్దార్లు, శ్రీకాంత్, రాం ప్రసాద్ ,రవిబాబు ,ఫణీంద్రబాబు , డిప్యూటీ కమిషనర్లు డి.శ్రీనివాస్, వెంకటకృష్ణయ్య పాల్గొన్నారు.

## జిజిహెచ్‌లో 108 రాష్ట్ర నోడల్ అధికారి ఆకస్మిక తనిఖీ

**గుంటూరు మెడికల్, డిసెంబర్ 1, ప్రభాతవార్త :** గుంటూరు ప్రభుత్వ సమగ్ర ఆస్పత్రిలో 108అంబులెన్స్ వాహనాలను గురువారం 108 స్టేట్ నోడల్ ఆఫీసర్ డాక్టర్ గురుప్రసాద్ ఆకస్మికంగా తనిఖీచేశారు. అంబులెన్స్‌లో ఉన్న వివిధ పరికరాలు పని చేస్తున్నాయా లేవా అని సిబ్బందిని అడిగి తెలుసు



కున్నారు .పరికరాలు పనితీరును క్షుణ్ణంగా పరిశీలించారు.రోగిని అంబులెన్స్‌లో తీసుకుని ఆస్పత్రికి వెళ్ళే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు పాటిస్తున్నారా లేదా అని రోగుల సహాయకులను అడిగి తెలుసుకున్నారు.సకాలంలో అంబులెన్స్‌లు ఆస్పత్రికి వస్తున్నాయా లేదా అని ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా డాక్టర్ గురుప్రసాద్ మాట్లాడుతూ రోగుల సహాయకుల నుంచి డబ్బులు వసూలు చేసిన,సమయానికి ఆస్పత్రికి అంబులెన్స్ రాకపోయినా అవకతవకలకు పాల్పడినట్లు తమ దృష్టికి వస్తే అంబులెన్స్ సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.కార్యక్రమంలో సివిల్ సర్జన్ ఆర్ఎంఓ డాక్టర్ సతీష్‌కుమార్ పాల్గొన్నారు.

## 'రోగ నిర్ధారణ పరీక్షల దోపిడీని అరికట్టాలి'

గుంటూరు కల్చరల్, డిసెంబర్ 1, ప్రభాతవార్త : ప్రైవేట్ ల్యాబ్‌లు,స్కానింగ్ సెంటర్లు ఆస్పత్రులు ఉన్నదే దోచుకునేందుకు అన్నచందంగా రోజురోజుకు అందినకాడికి దోచుకుంటున్నారని అవగాహన సంస్థ సభ్యులు ఆరోపించారు. కొన్ని చోట్ల వైద్యుల సూచనలు లేకుండానే స్కానింగ్‌లు,టెస్టులు చేసేస్తునానరని వైద్య ఆరోగ్యశాఖ పర్యవేక్షణలోపం తో ఈ స్కానింగ్ సెంటర్లకు అదుపులేకుండా పోతుందని అవగాహన సంస్థ ఆవేదన వ్యక్తంచేస్తుంది.ప్రభుత్వ నియమ నిబంధనలకు అనుగుణంగా ప్రజలకు సేవలందించాలి న ప్రైవేటు ల్యాబ్‌లు,స్కానింగ్ సెంటర్లు ఆస ్పత్రులు అందినంత దోచుకుంటున్నాయని అధికారులకు అన్నీ తెలిసీ నిద్ర నటిస్తున్నారని అన్నారు. డెంగ్యూ, మలేరియా,టైఫాయిడ్ లాంటి వాటికి వేలకు వేలు ఖర్చుచేయాల్సి వస్తుందని,ప్రజల బలహీనతలపై వ్యాపారం చేస్తున్న ఇటువంటి వారిపై తగు చర్యలు తీసుకోవాలని అవగాహన సభ్యులు డిమాండ్ చేశారు.

# జాతీయ రహదారి వెంబడి గ్రీనరీ

### సిబ్బందికి విఎంసి కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశం

విజయవాడ కార్పొరేషన్,డిసెంబరు 1,ప్రభాతవార్త: జాతీయ రహదారి వెంబడి పచ్చదనాన్ని పెంపొందించాలని మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులను ఆదేశించారు. నగర పర్యటనలో భాగంగా గురువారం ఆయన అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో రామవరప్పాడు రింగ్ వరకు ఉన్న జాతీయ రహదారి తదితర ప్రాంతాల్లో పర్యటించి వాల్ పెయింటింగ్స్,గ్రీనరీ అభివృద్ధిపై అధికారులను వివిరాలడిగి తెలుసుకున్నారు. బెంజి సర్కిల్ జంక్షన్‌లో ఫ్లై ఓవర్ బ్రిడ్జి దిగువన ఏర్పాటు చేసిన కుండీల మధ్య గ్యాప్‌ను తగ్గించి ఖాళీగా ఉన్న కుండీలలో మొక్కలను నాటాలని, గ్రీనరీ అభివృద్ధిపర్చడంతో పాటుగా జంక్షన్ నందు పూర్తి స్థాయిలో పచ్చదనాన్ని పెంపొందించే విధంగా అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని ఉద్యానవన అధికారులకు సూచించారు. రమేష్ ఆస్పత్రి వద్ద ఫ్లై ఓవర్ బ్రిడ్జి దిగువన వేస్తున్న వాల్ పెయింటింగ్స్‌ను పరిశీలించి,పనులు త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ పర్యటనలో ఎఇలు వి.చంద్రశేఖర్,ఏఎస్ఎన్ ప్రసాద్ ఏడిహెచ్ శ్రీనివాస్ ఇతర అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.




## బిసి మహాసభ ఏర్పాట్లపై విజయసాయిరెడ్డి సమీక్ష

విజయవాడ క్రైం,డిసెంబరు 1,ప్రభాతవార్త: ఈ నెల 7న ఇందిరాగాంధీ స్టేడియంలో నిర్వహించ తలపెట్టిన జయహో బిసి మహాసభకు ఏర్పాటు చేసే కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల గురించి యంపిలు,మంత్రులు,ఎంఎల్‌సిల బృందంతో పరిసర ప్రాంతాల్లో ఏర్పాటు చేసే కట్టుదిట్టమైన



భద్రత,పటిష్టబందోబస్తు ఏర్పాట్ల గురించి పరిశీలించి భద్రతాపరంగా ఎటువంటి చిన్న లోపాలు లేకుండా సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకొని ఏర్పాటు చేసే భద్రతా చర్యల గురించి,పార్కింగ్ ఏర్పాట్ల విషయమై సమీక్షను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపి విజయసాయిరెడ్డి,విద్యాశాఖ మంత్రి బొత్స సత్యన్నారాయణ,పౌరసరఫరాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు,హౌసింగ్ మినిస్టర్ జోగి రమేష్,ప్రోగ్రాం కో ఆర్డినేటర్ తలశిల రఘురాం,ఇతర యంపిలు,మినిస్టర్లు,యంయల్‌సిలు,డిసిపి విశాల్ గున్ని,మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్,ఎస్‌బి ఏడిసిపి సిహెచ్ లక్ష్మీపతి,ట్రాఫిక్ ఎడిసిపి టి.సర్కార్,సెంట్రల్ ఏసిపి ఖాదర్ భాషా,ట్రాఫిక్ ఎసిపి జె.వెంకట నారాయణ,ఇతర అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గోరంట్ల కొండపై పైపులైన్ పనులు వేగవంతం: జిఎంసి కమిషనర్

**గుంటూరు నగరపాలక సంస్థ, డిసెంబర్ 1, ప్రభాతవార్త :** విలీన గ్రామాలు,టిడ్కో గృహ సముదాయాలకు త్రాగునీరు అందించే లక్ష్యంతో గోరంట్ల కొండమీద రిజర్వాయర్,హెడ్ వాటర్ వర్క్స్ నుంచి జరుగుతున్న పైప్‌లైన్ పనులు వేగవంతం చేయాలని నగర కమీషనర్ కీర్తి చేకూరి నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.గురువారం కమీషనర్ రిజర్వాయర్ పైప్‌లైన్ పనులను గోర ంట్ల ,ఇన్నర్ రింగ్‌రోడ్డు,గడ్డిపాడు రైల్వేలైన్ క్రాసింగ్ తదితర ప్రాంతాల్లో తనిఖీ చేసి ఇంజనీరింగ్ అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా కమీషనర్



పైప్‌లైన్ పురోగతిపై కాంట్రాక్టర్‌ను ఇంజనీరింగ్ అధికారులను అడిగి తెలుసుకొని మాట్లాడుతూ గోరంట్ల కొండమీద రిజర్వాయర్ ప్రాజెక్టు నగరానికిఎంతో కీలకమైందని,కొన్ని లక్షల మందికి తాగునీటి అవసరాలలు తీర్చే ప్రాజెక్టు అన్నారు.అంతటి ప్రాధాన్యత కల ప్రాజెక్టు పనుల జాప్యంపై కాంట్రాక్టర్‌పై అసహనం వ్యక్తంచేసి,తక్షణం అదనపు కార్మికులను తెప్పించుకొని పనులు వేగవంతం చేయాలన్నారు.కొండమీద రిజర్వాయర్ రాబోయే రెండు నెలల్లో పూర్తిఅయ్యేలా కార్యాచరణ ప్రకారం పనులు జరగాలని,టిడ్కో గృహ సముదాయాలకు తాగునీరు అందించే పైప్‌లైన్ పనులు దాదాపు పూర్తి అయ్యాయన్నారు.అమరావతి రోడ్ క్రాసింగ్ మరో 3 ఇంటర్ కనెక్షన్లు రెండు రోజుల్లో పూర్తిచేసి వచ్చే మంగళవారం పైప్‌లైన్‌లో నీటి సరఫరా ట్రయల్ రన్ చేయాలని స్పష్టంచేశారు.కొండమీదకు వెళ్ళే పైప్‌లైన్లను కూడా పూర్తిచేసేలా కాంట్రాక్టర్ మెటీరియల్ తెచ్చుకోవాలని ,పనులు ఎట్టి పరిస్థితుల్లో ఆగడానికి వీల్లేదన్నారు.ఏఈ పూర్తిగా పనుల పర్యవేక్షణపై దృష్టి సారించాలని ఆదేశించారు.పర్యటనలో ఎస్ఈ భాస్కర్,ఈఈ శాంతిరాజు,డిఈఈ హనీఫ్,ఏఈ రాము,సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఎబిఐఎస్‌టిఐలో ఘనంగా ఛట్టీ షరీఫ్

వేమూరు, డిసెంబరు 1, ప్రభాతవార్త : సౌదీ అరేబియా దేశంలోని మక్కా అంతటి పవిత్ర పుణ్యక్షేత్రం కాబా తర్వాత భారతదేశంలో రాజస్థాన్‌లోని అజ్మీర్‌షరీఫ్‌లో వేంచేసి వున్న సూఫీ హజరత్ ఖ్వాజా మొయినుద్దీన్ చిష్టి అజ్మీరి సంజరి (ర.అ) వారి ఛష్టీ షరీఫ్‌ను గురువారం నఖీబుల్ ఔలియా, నిత్యాన్నదాత హజరత్ అతావుల్లా షరీఫ్‌షా తాజ్ ఖాదరీ బొగ్దాది బాబా (ర.అ) వారి దివ్య ఆశీస్సులతో వారి ప్రియశిష్యులు ఎబిఐఎస్‌టిఐ ఫౌండర్ అతామొహమ్మద్ నిజాముద్దీన్ నిజామి షాతాజ్ ఖాదరీ అత్యంత భక్తి శ్రద్ధలతో, సాంప్రదాయ బద్దంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కులమతాలకతీతంగా వచ్చిన బాబా వారి భక్తులకు లంగర్‌షరీఫ్ (అన్నదానం) నిర్వహించి చట్టీ షరీఫ్ శుభాకాంక్షలు తెలిపారు.



## ఇళ్ల నిర్మాణాలు వేగవంతం

**గుంటూరు, డిసెంబర్ 1, ప్రభాతవార్త ప్రతినిధి** జిల్లాలో పేదలదరికీ ఇళ్ల పథకం లేఅవుట్లలో ఇళ్ల నిర్మాణాలు వేగవంతంగా జరిగేలా నియోజవర్గ, మండలస్థాయి ప్రత్యేక అధికారులు, మండలస్థాయిఓలి అధికారుల బృందం నిరంతరం పర్యవేక్షించాని కలెక్టర్ సూచించారు. గురువారం కలెక్టరేట్‌లోని వీసి సమావేశ మందిరంలో కలెక్టర్‌తోపాటు జెసి జి.రాజకుమారి,తెనాలి సబ్‌కలెక్టర్ గీతాంజలి శర్మ, అసిస్టెంట్ కలెక్టర్ శివ నారాయణ శర్మతో కలిసి పేదలందరికీ ఇళ్ల పథకం,స్పెషల్ సమ్మర్ రివిజన్2023కు సంబంధించి , గ్రామ,వార్డు సచివాలయ సేవలు ప్రభుత్వ ప్రాధాన్యతభవనాల నిర్మాణాలు మనబడి నాడు-నేడు పురోగతిపై ప్రత్యేక అధికారులు, మునిసిపల్ కమిషనర్లు, ఎమ్డీఓలు, తహశీల్దార్లు,హౌసింగ్ పంచాయతీరాజ్ ఇంజనీరింగ్, ఎంఇఓలతోవీడియో కాన్ఫరెన్స్‌ద్వారా సమీక్ష నిర్వహించారు.. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,పేదలందరికీ ఇళ్ల పథకంలో మంజూరు చేసిన ఇళ్లు నూరుశాతం డిసెంబర్ 7న నాటికి తీసుకురావాలని, ఆర్ఎల్, ఆర్‌సిస్టేజ్‌లో ఉన్న ఇళ్లలో పదిశాతం కచ్చితంగా స్టేజ్ కన్వర్షన్లు జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు.స్పెషల్ సమ్మరీ రివిజన్ 2023కు సంబంధించి వచ్చిన క్లైయిమ్‌లను సంబంధిత బిఎల్ఓ లకు ఎండార్స్ చేసిసక్రమంగా వెరిఫై చేయించి పరిష్కరించాలన్నారు. సమీక్షా సమావేశంలో డిఆర్వో కె.చంద్రశేఖరరావు, జడ్పీ సిఇఒ శ్రీనివాసరెడ్డి, డిప్యూటీ కలెక్లర్లు మోవిడి వాణి, సాయిశ్రీ, ఆర్డీఓ ప్రభాకరరెడ్డి,హౌసింగ్ పీడీ సాయినాథ్ కుమార్, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ ఎస్ఇ బ్రహ్మయ్య, గ్రామ,వార్డు సచివాలయ జిల్లా అధికారిమోహన్‌రావు పాల్గొన్నారు.

## 'గర్భ నిరోధానికి వ్యాసెక్టమీ సులువైన పద్ధతి'

ఎ కొండూరు, డిసెంబరు 1, ప్రభాతవార్త : కుటుంబ నియంత్రణ కార్యక్రమంలో భాగంగా గర్భ నిరోధానికి మగవానికి వ్యాసెక్టమి శస్త్రచికిత్స సులువైన పద్దతిని ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండల పిహెచ్‌సి డాక్టర్ ఆర్.దివిజ అన్నారు. స్థానిక మండల ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వద్ద స్థానికులకు ఈ గర్భనిరోదక వ్యాసెక్టమి ఆపరేషన్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ దివిజ మాట్లాడుతూ కుటుంబ నియంత్రణలో ఎటువంటి కోత, కుట్లు, ఆసుపత్రిలో ఉండాల్సిన అవసరం లేకుండా ఈ పద్దతిలో మగవారికి శస్త్రచికిత్స ఉంటుందన్నారు. వ్యాసెక్టమి ఆపరేషన్‌పై పురుషులు అపోహలు వీడాలని ఈ ప్రక్రియలో ముందుకొచ్చి వ్యాసెక్టమి చేయించుకున్న పురుషులకు ప్రభుత్వం రూ.1250లు నగదు పారితోషికం అందచేస్తుందని డాక్టర్ దివిజ తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో పబ్లిక్ హెల్త్‌నర్స్ (పిహెచ్ఎన్) దయామణి, మండల హెల్త్ సూపర్‌వైజర్ ఎం.బాలమురళీకృష్ణ, జివివి రాజశ్వరి, హెల్త్ సెక్రటరీలు పాల్గొన్నారు.



## 'సమాజంలో లింగ వివక్షతకు ముగింపు పలుకుదాం '

సమాజంలో లింగ వివక్షతకు ఇక ముగింపు పలుకుదామని ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండల కేంద్రంలో తిరువూరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని ఎ కొండూరు సెక్టార్ సూపర్‌వైజర్ శివకుమారి, వైఎస్సార్ క్రాంతిపథం, ఎపిఎంఆర్ సత్యం ఆధ్వర్యంలో స్థానిక కెజిబివి బాలికలతో గురువారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా శివకుమారి, సత్యం మాట్లాడుతూ సమాజంలో ఆడపిల్లలను తక్కువగా చూడవద్దని, వారి అభ్యున్నతికి కృషి చేయాలని బాల్య వివాహాలను అరికట్టాలని, బాలికల అక్రమ రవాణా లాంటి చట్ట వ్యతిరేక కార్యకాలపాలను అరికట్టాలని శివకుమారి, సత్యం విజ్ఞప్తి చేశారు. ఇంకా ఈ అవగాహన ర్యాలీలో బుక్‌కీపర్లు, సిసిలు కృష్ణకుమారి, దేవి, విజయనిర్మల, బాజి, జండర్ కమిటీ కోటేశ్వరమ్మ, నాగమణి, హంసవేణి, కనకవజ్రం పాల్గొన్నారు.



## '2వ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర నిర్మాణం వెంటనే చేపట్టాలి'

ఎ కొండూరు, డిసెంబరు 1, ప్రభాతవార్త : ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలం చీమలపాడు గ్రామానికి ప్రభుత్వం మంజూరు చేసిన రెండో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మంజూరును నిలిపివేయడం పట్ల వైసిపి మండల కన్వీనర్, జడ్పీటిసి మెంబర్ భూక్యా గనియా వైద్య, ఆరోగ్యశాఖ తీరును ఆక్షేపించారు. మండలంలోని చీమలపాడు గ్రామంలో గురువారం ప్రభాత'వార్త'తో మాట్లాడుతూ చీమలపాడు గ్రామంలో సర్వే నెంబర్ 177/2లో 1 ఎకరం భూమిని తహశీల్దార్ రెవిన్యూ అధికారులు కేటాయించి ప్రతిపాదనలను ఉమ్మడి కృష్ణాజిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారికి పంపడం జరిగిందని, కాని నేటివరకు ఈ ప్రతిపాదన కాగితాలకే పరిమితమైందని గనియా ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా ఈ గ్రామానికి మంజూరైన రెండో ప్రాథమిక ఆరోగ్యకేంద్రం నిర్మాణాన్ని వెంటనే ప్రారంభించి, చుట్టుపక్కల ఉన్న గిరిజన లంబాడా తండాల ప్రజలను, ఇంకా ఎస్సీ, బిసి మైనార్టీ వర్గాల ప్రజలకు ప్రభుత్వ వైద్య సౌకర్యాలు అందించి ఆదుకోవాలని గనియా ప్రభుత్వాన్ని కోరారు. ఈ విషయాన్ని ఇటీవల ఎంపిపి జనరల్ బాడీ సమావేశంలో ఎమ్మెల్యే దృష్టికి తీసుకొని వెళ్లాలని గనియా తెలిపారు.

## నేటి నుంచి తెదెపా ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం

**కొల్లూరు, డిసెంబరు 1, ప్రభాతవార్త:** రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వం చేస్తున్న అక్రమాలు, వైఫల్యాల గురించి ప్రజల్లో అవగాహన కల్పించేందుకు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో డిసెంబరు 2వ తేదీ నుంచి ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహిస్తున్నామని మాజీ మంత్రి నక్కా ఆనందబాబు తెలిపారు.



గురువారం ఆయన మాట్లాడుతూ సిఎం జగన్ పాలనలో రాష్ట్రంలోని ప్రతి ఒక్కరూ అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. నిరుద్యోగ సమస్య పెరిగిందని, నిత్యావసర వస్తువుల, మద్యం ధరలు పెరిగాయని, అభివృద్ధి కుంటుపడిందని ఆయన తెలియజేశారు. తాగునీటి సమస్య పెరిగిందని, మహిళలకు భద్రతలేకుండా పోయిందన్నారు. రోడ్లు అధ్వాన్నంగా ఉన్నా మరమ్మతులు చేయలేకపోతున్నారన్నారు. పంటలకు గిట్టుబాటు ధర కల్పించటంలో విఫలమయ్యారన్నారు. ప్రజలు పడుతున్న ఇబ్బందులను లిఖితపూర్వకంగా తీసుకుంటామన్నారు. రాష్ట్రాన్ని అప్పులపాలుచేశారన్నారు. రాష్ట్రంలోని ప్రజల ఆస్తులు తాకట్టు పెట్టి అప్పులు తెస్తున్నారని ఆయన తెలియజేశారు. ప్రభుత్వంపై పోరాడటానికి ప్రజలు, మహిళలు, యువత ముందుకురావాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్ర విభజన జరిగిన సమయంలో జరిగిన నష్టానికకన్నా ఎక్కువ నష్టం వైఎస్ జగన్ పాలనలో రాష్ట్రానికి జరుగుతున్నదన్నారు. ఈ కార్యక్రమంలో కొల్లూరు మండల టిడిపి అధ్యక్షుడు మైనేని మురళీకృష్ణ, మాజీ ఎంపిపి కనగాల మధుసూధన్ ప్రసాద్, గుత్తికొండ లక్ష్మీజ్ఞానానంద భగవాన్, సుంకర రాంబాబు, యార్లగడ్డ శ్రీనివాసరావు, వేమూరు నియోజకవర్గ ఐటిడిపి అధికార ప్రతినిధి యడ్ల శ్రీనివాసరావు, యూనిట్ ఇన్‌చార్జి మున్నంగి విజయకుమార్, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్నవారిని ఆదుకోవటంలో ముందున్న సహృదయ ఫౌండేషన్

**కొల్లూరు, డిసెంబరు 1, ప్రభాతవార్త:** ఆపదలో ఉన్నవారిని ఆదుకోవటంలో సహృదయ ఫౌండేషన్ ముందుందని మండలంలోని సర్పంచ్ టి కృష్ణమోహన్ అన్నారు. గురువారం మండలంలోని తోకలవానిపాలెంకు చెందిన వర్రే పోతురాజు 15 రోజులక్రితం చనిపోగా ఆ కుటుంబ సభ్యులకు రూ. 8వేల విలువైన నిత్యావసర వస్తువులు సహృదయ ఫౌండేషన్ అందించగా ఆయన పంపిణీ చేశారు.



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరోనా సమయంలో పేదలను ఆదుకోవాలనే ఆలోచనతో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారన్నారు. మహిళలు ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉంటే ఇటువంటి సహాయం చేయటం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు వర్రే నాగేశ్వరరావు, వాగోలు శ్రీనివాసరావు, వి కోటేశ్వరరావు, యూత్ సభ్యులు రాముడు, సుమంత్, సహృదయ ఫౌండేషన్ ప్రతినిధులు, పాల్గొన్నారు.

## అధికారులు సమన్వయంతో పనిచేయాలి

### - ఎంపిపి భవనం పద్మలీల

**పొన్నూరు, డిసెంబర్ 1,ప్రభాతవార్త:** అన్నిశాఖల మండలస్థాయి అధికారులు సమన్వయంతో పనిచేసి సత్ఫలితాలు సాధించే విధంగా అడుగులు వేయాలని మండల పరిషత్ అధ్యక్షురాలు భవనం పద్మలీల కోరారు. స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో గ్రామస్థాయి ప్రణాళికలు తయారు చేసే కార్యక్రమంపై శిక్షణా కార్యక్రమాన్ని గురువారం ఆమె ప్రారంభించారు.



అన్నిశాఖల అధికారులు ఆయా శాఖలకు ప్రభుత్వం నుంచి వచ్చే నిధులను ప్రధాన్యతా క్రమంలో ఏ విధంగా ఖర్చు చేయాలన్న విషయాలపై చర్చించుకొని గ్రామాభివృద్ధికి కృషి చేయాలన్నారు. సర్పంచులు, ఎంపిటిసిలు ఆయా గ్రామాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన వాటిని అధికారులకు తెలియజేసి ప్రధాన్యతా క్రమంలో పూర్తి అయ్యే విధంగా అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో ముందుకు సాగాలన్నారు. గురువారం జరిగిన శిక్షణా కార్యక్రమంలో ఆలూరు, ఆరెమండ, కొండముది, తాళ్ళపాలెం గ్రామాల సర్పంచులు, ఎంపిటీసిలు, అన్ని శాఖల మండలస్థాయి అధికారులు పాల్గొన్నారు. ఈఓపిఆర్డీ పూషడపు శివసుబ్రహ్మణ్యం శిక్షణా కార్యక్రమాన్ని వివరించారు.

## ఎయిడ్స్‌పై అవగాహన అవసరం

**పొన్నూరు, డిసెంబర్ 1,ప్రభాతవార్త:** ఎయిడ్స్ అంటువ్యాధి కాదని, అంటించుకొనే వ్యాధి అని దీని పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని డాక్టర్ శివగోపాల్ సూచించారు. మండల పరిధి వెల్లలూరు, బ్రాహ్మణకోడూరు గ్రామాల్లో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా అవగాహనా ర్యాలీ నిర్వహించారు.



ఈ సందర్భంగా డాక్టర్ శివగోపాల్ మాట్లాడుతూ గతంలో ఎయిడ్స్ వ్యాధి ఎక్కువగా ఉండేదని ప్రస్తుతం పూర్తిస్థాయిలో అదుపులో ఉందన్నారు. గ్రామంలోని ప్రధాన వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు ఎండి హుస్సేన్, సర్పంచి కె.అశోక్‌కుమార్, హెల్త్ సూపర్‌వైజర్ వేణు, పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## వైసీపీ ప్రభుత్వాన్ని కూలదోయటానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు..!!

**కొల్లిపర, డిసెంబరు 1 ప్రభాతవార్త:** రాష్ట్రంలో వైసీపీ పాలన అవినీతిమయంగా మారిందని రానున్న ఎన్నికలలో కూలదోయటానికి ప్రజలు సిద్దంగా ఉన్నారని మాజీమంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ స్పష్టం చేసారు. జనజాగృతి యాత్రలో భాగంగా మండలంలోని బొమ్మువానిపాలెం గ్రామంలో పార్టీ నేతలతో కలసి గురువారం ఆయన పర్యటించారు. ప్రభుత్వ వైఫల్యాలను తెలిపే ముద్రించిన కరపత్రాలను పంపిణీ చేసారు. ఇంటింటికీ తిరుగుతూ ప్రభుత్వ పాలనతో పాటు పేద ప్రజల స్థితిగతులు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆలపాటి మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబునాయుడుకు ఏ ప్రాంతం వెళ్ళినా ప్రజలు ఆహ్వానం పలుకుతున్నారన్నారు. గత మూడున్నర ఏళ్ళ కాలంలో జగన్ నాయకత్వంలో వైసీపీ



ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందన్నారు. ఎవరైతే దారిద్రరేఖకు దిగువన ఉన్నటువంటి దళితులు.. షెడ్యూలు తెగలు. వెనుకబడ్డ వర్గాలు.. మైనారిటీలు.. ఎవర్ని కదిపినా వైసీపీ ప్రభుత్వం అవినీతిమయంగా మారిందని చెబుతున్నారన్నారు. రాష్టంలో మహిళలకు సంభందించిన అంశంలో గాని నిరుద్యోలు సంబంధించిన అంశంలో గాని మధ్యపానం విషయంలో గాని ఉద్యోగాలు ఇచ్చే విషయంలో గాని ఇళ్ళు కట్టే విషయంలో గాని ఏ అంశం తీసుకున్నా కూడా ప్రతి ఒక్కరికీ అన్యాయమే గానే న్యాయం జరటంలేదన్నారు. పేదలు ఇళ్ళు కోవాలంటే సిమ్మెంటు, ఇనుము, ఇసుక ధరలు ఆకాశాన్నంటుతున్నాయన్నారు. కొందరు పేదలకు పల్లంలో ఇళ్ళ స్థలాలు ఇచ్చారు.. మెరకలు వేయలేక అవస్థతులు పడుతున్నారన్నారు. రైతులు పండిన పంటలకు గిట్టుబాటు ధరలు అందటం లేదని అన్నారు. పేరుకే రైతు భరోసా కేంద్రాలు గాని ఎరువులు ధరలు పెంచి రైతు నడ్డి విరుస్తున్నారన్నారు. పేదవాడిని పొట్ట కొడుతున్నారన్నారు. రాబోవు ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అత్యధిక మెజార్టీతో గెలుపొంది అధికారం కైవశం చేసుకుంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో టీడీపీ మండల అద్యక్షుడు భీమవరపు చిన కోటిరెడ్డి, టీడీపీ జిల్లా కార్యదర్శి కంచర్ల అమృతరాజు, హనుమాన్‌పాలెం సర్పంచ్ పాలడుగు జోగేంద్ర, నాయకులు గుదిబండి గోవర్ధనరెడ్డి, కొల్లి శివరామిరెడ్డి, ఆలపాటి వెంకటేశ్వరరావు, తాతా ఆంజనేయులు, కోటా మార్కండేయులు, దొంతగాని శ్రీనివాసరావు, పొలేష్, ఉప్పాల సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# బాపట్ల జిల్లా వార్త



• వేమూరు • రేపల్లె • బాపట్ల • పర్చూరు • అద్దంకి • చీరాల

## సచివాలయాల్లో అవకతవకలకు పాల్పడితే చర్యలు

**రేపల్లె, డిసెంబర్, 1, ప్రభాతవార్త:** సచివాలయ సిబ్బంది అవకతవకలకు పాల్పడితే చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆర్డీవో పార్ధసారధి తెలిపారు. మండల పరిదిలోని అరవపల్లి గ్రామ సచివాలయాన్ని గురువారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్డీవో పార్ధసారధి మాట్లాడుతూ సచివాలయానికి వచ్చిన ప్రజలతో ఆయన మాట్లాడి



వారి కష్ట సుఖాలను అడిగి తెలుసుకుని వారికి పలు సూచనలుఅందించారు. ప్రయారిటిస్ బిల్డింగ్స్ అయినా రైతు భరోసా కేంద్రాలు, హెల్త్‌వెల్నెస్ నిర్మాణ ధశలో ఉన్న వాటిని నిర్మాణాలు సత్వరమే పూర్తి చేయాలన్నారు. అనంతరం గ్రామంలో జరుగుతున్న కార్యక్రమంలో పై ఫీల్డ్ ఫీల్డ్ విజిట్‌చేసి సర్వేను నిస్పక్షపాతంగా పూర్తి అదే విధంగా చక్కటి అవకాశాన్ని సద్వినియోగం పరుచుకుని కొలత వేసెందుకు సహాకరించాలన్నారు. పంట కోత పూర్తయిన రైతులందరూ రైతు భరోసా కేంద్రాల ద్వారా వారి యొక్క వడ్లు విక్రయించినట్లయితే ప్రభుత్వం తరుపున మంచి సబ్సీడీ తో మేలు జరుగుతుందని ఆయన తెలిపారు.

## దివ్యాంగులకు 2016 హక్కుల చట్టాన్ని వెంటనే అమలు చేయాలి

**బాపట్ల, నవంబర్1, ప్రభాతవార్త:** రాష్ట్రంలో వైఎస్ జగన్ అధ్వర్యంలో వైసిపి అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు అవుతున్నా దివ్యాంగులకు చేసిందేమి లేదని జనసేనపార్టీ దివ్యాంగుల జనసైనికుడు గొగిన అదిశేషు అన్నారు. మండల పరిదిలోని జిల్లేలమూడి గ్రామంలో జనసేన పార్టీ అద్వర్యంలో గురువారం విలేకరుల సమావేశాన్ని



నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగులకు ఇచ్చే పదకాల్లో ఎటువంటి నిబందనలు లేకుండా దివ్యాంగుడైతే ఇవ్వాలన్నారు. అధికారంలోకి వచ్చిన నాటి నుంచి పెళ్ళి చేసుకున్న దివ్యాంగులందరికి చదువుతో సంబందంలేకుండా పెళ్ళి కానుక ఇవ్వాలన్నారు. దివ్యాంగులందరికి 300 యూనిట్లు ఉచిత కరెంటు కల్పించాలన్నారు. దివ్యాంగుల బడ్జెట్ వెయ్యి కోట్లు విడుదల చేయాలన్నారు. దివ్యాంగుల సమస్యలన్నిటికి దివ్యాంగుల దినోత్సవం నాటికి పూర్తి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగ నాయకులు కగ్గా రామారావు, తాటిశెట్టి శ్రీనివాసరావు, ఫణీంధ్ర చంద్రశేఖర్, గోపికృష్ణ రెడ్డి సుధాకర్, గండికోట బ్రహ్మయ్య, నండూరి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి దశ నుంచే చట్టాల పై అవగాహన కల్గి ఉండాలి

### -విద్యార్థులు మారక ద్రవ్యాలకు,చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

**బాపట్ల, నవంబర్1, ప్రభాతవార్త:** విద్యార్థి దశ నుంచే చట్టాలపై అవగాహన పెంచుకుని ఉత్తమ పౌరులుగా దేశానికి మంచి పేరు తీసుకురావాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. స్థానిక ఆగ్రికల్చర్ కళాశాలలో విద్యార్థులకు యాంటీ ర్యాగింగ్ యాంటీ డ్రగ్స్, దిశా యాప్ పై గురువారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమానికి ముక్య అతిధిగా పాల్గొన్న జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ మాట్లాడుతూ కళాశాలలో కొత్తగా వచ్చే విద్యార్థుల పట్ల సహృద భావనతో, స్నేహపూర్వకంగా మెలగాలన్నారు. మాదక ద్రవ్యాలకు చెడు వ్యసనాలకు దూరంగా ఉన్నప్పుడే బంగారు భవిష్యత్ ఉంటుందన్నారు. విద్యాలయం అనే చెట్టు కింద విద్యనభ్యసిస్తున్న వారంతా సోదర భావంతో మెలిగితే ర్యాగింగ్ అనే మాటకు అవకాశం ఉండదన్నారు. భవిష్యత్‌లో సీనియర్లు జూనియర్లకు మంచి స్నేహపూర్వక వాతావరణం



ఉంటే భవిష్యత్‌లో ఇరువురు ఒకరినొకరు సహాయం చేసుకుంటారన్నారు, శారీరకంగా మనసికంగా వేధించే విదంగా ర్యాగింగ్ చేస్తే వారి పట్ల కఠినంగా వ్యవహరించవల్సి వస్తుందన్నారు. యాంటీ ర్యాగింగ్ ప్రస్తుతం అమలులో ఉందన్నారు. ప్రతి కళాశాల్లో యాజమాన్యం పర్యవేక్షణలో యాంటీ ర్యాగింగ్ టీం ఉంటుదన్నారు. ఒక సారి ర్యాగింగ్ కేసునమోదు అయితే ఎటువంటి ప్రవేటు ,ప్రభుత్వ ఉద్యోగాలకు అర్హత ఉండదన్నారు. అనుకోని అపద ఎదురైనప్పుడు అపద నుంచి రక్షణ పొందడానికి దిశ యాప్ ఎంతగానో దోహదపడుతుందన్నారు. ప్రతి ఒక్కరి మొబైల్ లో దిశ యాప్ డౌన్‌లోడ్ చేసుకో వాలన్నారు. పాఠశాలలో జీవితం కంటే కళాశాలలో జీవితం ఎంతో స్వేచ్ఛగా ఉంటుందన్నారు. కొందరి స్నేహితులు ప్రభావంతో డ్రగ్స్ ఏలా ఉంటాయో తెలుసుకోవాలనే ఉద్దేశ్యంతో ,డ్రగ్స్ తీసుకోవడం ప్రారంబిస్తారన్నారు. ప్రారంభ దశలో అంత బాగానే ఉన్నట్లు అనిపిస్తుందని అయితే ఒకసారి డ్రగ్స్ కి అలవాటు పడితే మీ జీవితాన్ని పాతాళానికి తీసుకువెలుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సబ్‌డివిజనల్ అధికారి ఏ. శ్రీనివాసరావు, డిస్టిక్ స్పెషల్ బ్రాంచ్ ఇన్స్‌పెక్టర్ ఏ. శ్రీనివాస్, కాళాశాల డీన్ రామచంద్రరావు, ప్రొఫెసర్ వి. శ్రీనివాసరావు, లాల్ అహ్మద్, విద్యార్థినీ, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటు కార్పోరేట్ విద్యాసంస్థల అగడాలను అరికట్టండి

**బాపట్లరూరల్, డిసెంబర్1, ప్రభాతవార్త:** మార్కులిస్టుల కోసం డబ్బులు వసూళ్లు చేసు_న్న విద్యాసంస్థల పై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అర్య అన్నారు. పదవ తరగతి మార్కులిస్టుల కోసం అక్రమంగా వసూళ్లు చేస్తున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని జిల్లా ఉప విద్యాశాఖాధికారి వెంకటేశ్వరరావుకు గురువారం వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుల పేరుతో ప్రైవేటు కార్పోరేట్ విద్యాసంధ్ధలుల్లో ఇప్పటికే అధిక ఫీజులు వసూలు చేస్తున్నారన్నారు. అవి సరిపోవు అన్నట్లు అవకాశం ఉన్న ప్రతి చోట తల్లిదండ్రుల నడ్డీ విరుస్తూ అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేయడాన్ని ఎస్ఎఫ్ఐ తీ ర్రంగా ఖండిస్తుందన్నారు. పేద తల్లిదండ్రులు విద్యార్థుల భవిష్యత్ బాగుండాలని వారికి



స్తోమత లేకపోయినా ప్రైవేటు విద్యా సంస్థల్లో చదివిస్తుంటే తల్లిదండ్రులను మొసం చేస్తూ ఈ విదమైన ఫీజులు వసూలు చేయడానికి ఎస్ఎస్ఐ చూస్తూ ఊరుకోదన్నారు. ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖా అధికారులు స ్పందించి మార్ ్క మెమో కోసం ఎటువంటి ఫీజులు చెల్లించాల్సిన అవసరం లేదనే విషయాన్ని విద్యార్థులకు తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. అక్రమంగా వసూలు చేస్తున్న విద్యాసంస్థల పై కఠినమైన చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ అద్వర్యంలో డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈకార్యక్రమలో ఎస్ఎఫ్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన పథకం నిర్వహణ బాగుంది

**బాపట్ల, డిసెంబర్1, ప్రభాతవార్త:** అసోదివారిపాలెం ఎంపిపి పాఠశాల లో నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజన పథకం బాగుందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి రాధాకృష్ణ తెలిపారు. ప్రతి గురువారం మండలస్థాయి అధికారులు మండలం లోని ఒక గ్రామాన్ని సందర్శించే క్రమంలో భాగంగా మండల పరి దిలోని ఆసోదివారి పాలెం మండల ప్రాధమిక పాఠశాల ను గురువారం ఎంపిడివో పరిశీలించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల విద్యాభివృద్ధికి ఉపాధ్యాయులు కృషి



చేయాలన్నారు. ఆసోదివారిపాలెం పాఠశాలల్లో విద్యార్థులు మంచి క్రమశిక్షణతో విద్యాబుద్దులు నేర్పిస్తున్న ప్రధానోపాధ్యాయురాలు యాతం సౌజన్యను అభినందించారు. మొదటి విడతలో చెపట్టిన నాడునేడు పనులను పరిశీలించారు. అనంతరం పాఠశాలలో నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజన పథకం నిర్వహణను పరిశీలించి, విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. మధ్యాహ్నభోజన పదకం నిర్వహణపట్ల అయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు యాతం సౌజన్య, ఉపాధ్యాయురాలు సువర్చల, సచివాలయ అడ్మిన్ సిద్దార్థ, సచివాలయ సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## 'ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలన్నదే క్రిస్మస్ ఉద్దేశ్యం'

**తెనాలి, డిసెంబర్ 1, ప్రభాత వార్త :** ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలన్నదే క్రిస్మస్ ఉద్దేశ్యం అని డాక్టర్ దేవిడ్ యశ్వంత్ పేర్కొన్నారు. స్థానిక బస్టాండ్ సెంటర్లో రాష్ట్ర వైసిపి నాయకుడు సుద్దపల్లి నాగరాజు ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన క్రిస్మస్ స్టార్‌ను డాక్టర్ దేవిడ్ యశ్వంత్ ముఖ్య అతిధిగా పాల్గొని ప్రారంభించారు. గత 20ఏళ్ళుగా నాగరాజు బస్టాండ్ సెంటర్లో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నారని, అందులో భాగంగా పేదలకు నూతన వస్త్రాలు, అన్నదానం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అభినందించారు.



దళిత సంక్షేమ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు తమనం భూషణం మాట్లాడుతూ క్రిస్మస్ ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతుందని తెలిపారు. క్రిస్మస్ వేడుకలు ప్రారంభ సూచికంగా క్రిస్మస్ స్టార్‌ను ప్రారంభించడం ఆనందంగా ఉందని తెలిపారు. వైజిసి మినిస్ట్రీస్ అధ్యక్షుడు పాస్టర్ భాగ్యరాజ్, ఎంపీటీసీ మైల భానుప్రసాద్, ఎంఆర్పిఎస్ పట్టణ అధ్యక్షుడు కొండముది బోసు, వైసిపి రాష్ట్ర విద్యార్థి విభాగం అధ్యక్షుడు కొలకలూరి కిరణ్‌కుమార్, పాస్టర్ అనే రవీంద్ర, వైసిపి నాయకుడు కొమ్ము రాయల్, కోట్ల దిలీప్, సతీష్, దినేష్, పల్లె రత్నం, మేకల సురేష్, సుధాకర్‌రావు, పల్లె రత్నం, అండ్ టీం తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ గోగినేని హరిప్రసాద్ 98వ జయంతి

**తెనాలి, డిసెంబర్ 1, ప్రభాతవార్త :** ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం ఐఎంఏ హాలులో డాక్టర్ గోగినేని హరిప్రసాద్ 98వ జయంతి సందర్భంగా సంతాప దినాన్ని పాటించారు. సమాజంలోఆయన చేసిన పలు చారిత్రక మంచి పనులను గుర్తు చేసుకున్నారు.




కార్యక్రమంలో ఐఎంఏ ఉపాధ్యక్షురాలు డా. జె. విజయలక్ష్మి, సహాయ కార్యదర్శి డాక్టర్ పావని ప్రియాంక, కోశాధికారి డాక్టర్ ఇ. శ్రీకాంత్, డాక్టర్ లక్ష్మీప్రసాద్, డాక్టర్ జి. ఉమ, డాక్టర్ చందు సాంబశివుడు, డాక్టర్ జి. నరసింహారావు, డాక్టర్ డిఎస్ఆర్ ప్రసాద్, డాక్టర్ సాంబశివరావు, డాక్టర్ విశ్వమోహన్‌రావు, డాక్టర్ సుబ్బారావు, డాక్టర్ శివరామకృష్ణ, డాక్టర్ చక్రవర్తి పాల్గొన్నారు.

## విఎస్ఆర్, ఎన్‌విఆర్ కళాశాల ఆధ్వర్యంలో ఎయిడ్స్‌దినోత్సవ ర్యాలీ

**తెనాలి, డిసెంబర్ 1, ప్రభాత వార్త :** ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక విఎస్ఆర్ అండ్ ఎన్‌విఆర్ కళాశాల విద్యార్థులు ఎయిడ్స్ పై ప్రజల్లో అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ వి. రమేష్‌కుమార్ మాట్లాడుతూ ఎయిడ్స్ రహిత



సమాజాన్ని మనం ఎప్పటికపుడు కాపాడుకోవాలని, విద్యార్దులు సమాజంలో ఇందుకు సంబంధించి అవగాహన కల్పించాలని కోరారు. వ్యాధి సోకిన వారు నిర్ధారణ కేంద్రాలు ఎక్కడ ఉంటాయో విశదంగా వివరించారు. ఎప్పకటిపుడు జాగ్రత్తతో ఉంటూ ఎయిడ్స్ రహిత సమాజాన్ని రూపుమాపాలన్నారు. ఈ కార్యక్రమంలో బి. వెంకటేశ్వరరావు, ఎన్‌సిసి అధికారి అనిల్‌కుమార్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జెఎంజె ఆధ్వర్యంలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం

**తెనాలి, డిసెంబర్ 1, ప్రభాత వార్త :** ఎయిడ్స్ అంటువ్యాధి కాదు అంటించుకునే వ్యాధి అని జెయమ్‌జె కళాశాల ప్రిన్సిపల్ షైనీ అన్నారు. స్థానిక సుల్తానాబాద్‌లోని జెఎంజె కళాశాలలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎయిడ్స్ మహమ్మారి నుండి ప్రజలు దూరంగా ఉండాలన్నారు. సమాజంలో



ప్రతి ఒక్కరికి ఈ వ్యాధి పట్ల అవగాహన ఉండి ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని పేర్కొన్నారు. విద్యార్దులు ఈ వ్యాధి పట్ల పూర్తి విషయాలు తెలుసుకుని అవగాహనతో కుటుంబాలను సంరక్షించుకోవాలని కోరారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, ఎన్‌సిసి క్యాడెట్లు పాల్గొనగా డాక్టర్ అరుణ సుజాత, డాక్టర్ నిర్మలజ్యోతి, డాక్టర్ సరోజినీ తదితరులు పాల్గొన్నారు.

## రంగస్థల సీనియర్ కళాకారుడు నాగరాజుకు సత్కారం

**తెనాలి, డిసెంబర్ 1, ప్రభాతవార్త :** శకపురుషుని శత జయంతి మహోత్సవాల సందర్భంగా మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో తెనాలిలోని పెమ్మసాని థియేటర్లో సంవత్సరం పాటు జరుగనున్న ఎన్టీఆర్ ఉచిత సినిమా ప్రదర్శనలో భాగంగా సోమవారం నుండి శుక్రవారం వరకు నేడు గురువారం అగ్గివీరుడు చిత్రం ప్రదర్శింపబడినది. ప్రేక్షకులు షుమారు 300మందిపైగానే హాజరయ్యారు. శత జయంతి సత్కారాల పండుగ రోజుకొక కళాకారునికి సత్కారం కార్యక్రమంలో భాగంగా ప్రముఖ పౌరాణిక, రంగస్థల సీనియర్ కళాకారులు, కళారాధకులు నల్లిబోయిన నాగరాజును తెలుగుదేశం పార్టీ నాయకులు నిడమానూరు వెంకటరత్నం, బొమ్మిశెట్టి మహేష్, అక్కిశెట్టి వెంకటేశ్వరరావు, గుమ్మడి ప్రసాద్, ఆరాధ్యుల నాగరాజులు సత్కరించారు. కార్యక్రమంలో పెమ్మసాని పోతురాజు, ఈదర శ్రీనివాసరావు, డాక్టర్ అయినాల మల్లేశ్వరరావు, దేవరపల్లి భవాని, ఎన్టీఆర్ జగన్, ముప్పానేని రాఘవరావు, దేవిశెట్టి భాస్కర్, మందరపు శ్రావణ్, నల్లూరి శ్రీనివాస్, డి. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## గడప గడపకు సంక్షేమం

**కొల్లిపర, డిసెంబరు 1 ప్రభాతవార్త:** ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందిస్తూ గడప గడపకు సంక్షేమాన్ని దరిచేరుస్తున్నట్లు ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ అన్నారు. గురువారం మండల పరిధిలోని చక్రాయపాలెంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ నాడు పాదయాత్రలో ప్రజల కష్టాలను చూసి నవరత్నాల పథకాలను ప్రకటించి.. ఇచ్చిన హామీలన్ని సీఎం అయిన తరువాత మూడేళ్ళలో నూరు శాతం అమలు చేసిన ఘనత వైఎస్. జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు.. వైసీపీ పాలన పట్ల ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారన్నారు. గడప గడప కార్యక్రమంలో వైసీపీ ప్రభుత్వం పట్ల ప్రజల నుంచి మంచి ఆదరణ కనిపిస్తుందన్నారు. కార్యక్రమంలో ఎంపిపి భీమవరపు పద్మావతి, సర్పంచ్ చందు బాబూరావు, ఎంపిడిఓ శ్రీనివాసులు, తహశీల్దార్ నాంచారయ్య, ఈఓపిఆర్‌డి సమతావాణి, మాజీ ఎంపీటీసీ భీమవరపు సంజీవరెడ్డి, మండల ఉపాధ్యక్షులు బొల్లిముంత పోతురాజు, అద్దంకి బోసుబాబు, నాయకులు అడపాల నాగేశ్వరరావు, అవుతు పోతిరెడ్డి, రెడ్రౌతు వెంకటేశ్వరరావు, అవుతు నగేష్‌రెడ్డి, రెడ్డిరౌతు బాలరాజు, పసుపులేటి రమేష్, కఠారి హరీష్, పసుపులేటి చిన్నా, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# పాస్టర్ పేతురు మృతికి 'మర్రి' సంతాపం

**చిలకలూరిపేట, డిసెంబర్ 1, ప్రభాతవార్త:** మండలంలోని కావూరు గ్రామానికి చెందిన పాస్టర్ కె పేతురు గురువారం మృతిచెందారు. కాగా ఆయన భౌతిక కాయాన్నిగుంటూరు, కృష్ణ, ఎన్‌టిఆర్ జిల్లాల వైసిపి రీజినల్ కో ఆర్డినేటర్ మర్రి రాజశేఖర్ సందర్శించి పూలమాలవేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబసభ్యులనుపరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు.



# అదనపు తరగతి గదుల నిర్మాణం పనుల పరిశీలన

**చిలకలూరిపేట, డిసెంబర్1, ప్రభాతవార్త:** మండలంలోని బొప్పూడి గ్రామంలో ఉన్న జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణానికి రూ 84లక్షలు మంజూరు అయ్యాయి. కాగా నిర్మాణపు పనులను గురువారం చిలకలూరిపేట జడ్‌పిటిసి కోడె సుధారాణి, మండలపరిషత్ అధ్యక్షుడు దేవినీడి శంకరరావు, యంఈఒ కె లక్ష్మీలు పరిశీలించారు. ఈ సందర్భంగా జడ్‌పిటిసి కోడె సుధారాణి మాట్లాడుతూ నాడూనేడు ద్వారా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాఠశాలల రూపురేఖలను మార్చుతున్నారని వివరించారు. అదనపు తరగతి గదుల నిరా ్మణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని వారు కోరారు. యంపిపి శంకరరావు మాట్లాడుతూ పేద విద్యార్థుల అభివృద్ధికొరకు ఏర్పాటు చేస్తున్న సౌకర్యాలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా విద్యాజ్యోతి పథకం దా ్వరా 10వతరగతి విద్యార్ధులకు అందిస్తున్న పుస్తకాలను జడ్‌పిటిసి, యంపిపి, యంఈఒలు పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో బొప్పూడి గ్రామ సర్పంచ్ రమేష్‌బాబు, పేరెంట్స్ కమిటి ఛైర్మన్, ప్రధానోపాధ్యాయుడు బి వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# జగనన్న ఇంటిస్థలాలను పరిశీలించిన సిపిఐ నేతలు

**నాదెండ్ల, డిసెంబర్1, ప్రభాతవార్త:** మండలంలోని ఏండుగుంపాలెం గ్రామంలో లబ్దిదారులకు అందచేసిన జగనన్న ఇంటిస్థలాలను గురువారం సిపిఐ నాయకులుపరిశీలించారు. అక్కడ ఉన్న ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ సిపిఐ ఇంచార్జి కార్యదర్శి నాగబైరు సుబా ్బయమ్మ మాట్లాడుతూ ప్రభుత్వం లబ్దిదారులకు రూ 1.80లక్షలు సరిపోవటంలేదని, ఇల్లు పూర్తిగా నిర్మించుకునేందుకు దాదాపు రూ6లక్షలు ఖర్చు అవుతుంది కావున ప్రజలసంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రతి ఇంటి లబ్దిదారునకు ప్రభుత్వం రూ6లక్షలు అందచేయాలని డిమండ్ చేశారు. లేని పక్షంలో ప్రభుత్వమే ఇంటి నిర్మాణాన్నిపూర్తిగా చేపట్టి వారికి అందచేయాలని వారు డిమండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు తాళ్లూరి బాబూరావు, పట్టణ కార్యదర్శి పేలూరి రామారావు, సిపిఐ నాయకులు వరహాలు, చెరుకుపల్లి నిర్మల, బొంతా శేషయ్య, అమరయ్య, రంగారావు, బొంతా భగత్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.



# కుటుంబ కలహాలతో యువకుని ఆత్మహత్య

**నాదెండ ్ల, డిసెంబర్1, ప్రభాతవార్త:** మండలంలోని గణపవరం గ్రామానికి చెందిన యన్ లెనిన్ (45) అనే యువకుడు కుటుంబ కలహాల నేపద్యంలో గ్రామంలోనిబొడ్డురాయి సెంటర్‌వద్ద ఉన్న ఇంటి బయటకు వచ్చి ఒంటిపై కిరోసిన్ పోసుకొని నిప్పు అంటించుకున్నాడు. శరీరం పూర్తిగా కాలిపోవటంలో స్దానికి ప్రభుత్వ ఆసుపత్రిలో అతనిని చేర్చుకోలేది. అనంతరం గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గుంటూరు అసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం తెల్లవారుజామున లెనిన్ మృతిచెందాడు. నాదెండ్ల పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



# కార్మికుల సమస్యల్ని పరిష్కరించాలంటూ తహశీల్దార్‌కు వినతి

**యడ్లపాడు, డిసెంబర్ 1, ప్రభాతవార్త :** కార్మికుల కోర్కెల దినోత్సవం సందర్భంగా యడ్లపాడు రెవిన్యూ కార్యాలయంలో సీఐటీయూ నాయకుల అధ్వర ్యంలో గురువారం తహశీల్దార్ ఎన్ నాగమల్లేశ్వరరావుకు వినతి పత్రం అందజేసారు. ఈ సందర్భంగా నాయకులు వివరిస్తూ 2019 నుంచి నిలుపుదల చేసిన కార్మిక సంక్షేమ పథకాల్నీ అమలు చేయాలని, భవన నిర్మాణ రంగంలోని కారి ్మకులకు పనిముట్లు, ఇంటి నిర్మాణాలకు సబ్సీడి మంజూరు చేయాలని వినతిలో పేర్కొన్నామని తెలిపారు. వీటితో పాటు మరికొన్ని సమస్యల పరిష్కారం కోసం వినతి పత్రం అందజేయటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు తోకల కోటేశ్వరరావు, కె వెంకట్రావు తదితర నాయకులు పాల్గొన్నారు.



# అనుమతుల్లేని వాహనాలకు జరిమాన

**యడ్లపాడు, డిసెంబర్ 1, ప్రభాతవార్త :**

అనుమతులు లేకుండా జాతీయ రహదారిపై వెళుతున్న మూడు గ్రానైట్ లోడుతో ఉన్న లారీలు, కంకర లోడుతో ఉన్న వాహనాలను పల్నాడు జిల్లా మైనింగ్ విజిలెన్స్ అధికారి కొండారెడ్డి గురువారం పట్టుకోవటం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా అయన వివరిస్తూ యడ్లపాడు గ్రామ పరిధిలోని జాతీయ రహదారిపై వెళుతున్న వాహనాలను గుర్తించి పట్టుకొని స్దానిక పోలీస్ స్టేషన్‌కు తరలించామని, గ్రానైట్ లోడు లారీల యజమానులకు 5.20లక్షల రూపాయలు, కంకర లోడు లారీ యజమానికి 15వేల రూపాయలు అపరాధ రుసుం విధించినట్లు తెలిపారు.

# అధైర్య పడకండి.. అండగా ఉంటాం

## ఎమ్మెల్యే పీఆర్కే

**మాచర్ల, డిసెంబరు 1 ప్రభాతవార్తః** అధైర్య పడకండి.. అండగా ఉంటామని ప్రభుత్వ విప్, మాచర్ల శాసనసభ్యుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. అనారోగ్య సమస్యలతో బాధపడుతూ నియోజకవర్గానికి చెందిన పలువురు సీఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకున్నారు. ఈ మేరకు 28 మంది లబ్ధిదారులకు రూ. 24.94 లక్షలు మంజూరయ్యాయి. గురువారం పట్టణంలోని వైసీపీ కార్యాలయంలో లబ్ధిదారులకు ఈ నగదుకు సంబంధించిన చెక్కులను అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పీఆర్కే మాట్లాడుతూ అనారోగ్య కారణాలతో ఎవరూ అధైర్య పడవద్దని అన్నారు. సీఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకుంటే ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ఎమ్మెల్యే పీఆర్కేకు కృతజ్ఞతలు తెలిపారు.

# హెచ్ఐవి వ్యాప్తిని నిర్మూలించాల్సిన బాధ్యత మనందరిది

**మాచర్ల, డిసెంబరు 1 ప్రభాతవార్తః** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు హెచ్ఐవి వ్యాప్తిని చాలా వరకు అదుపు చేశాయని, పూర్తి నిర్మూలించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని మాచర్ల జూనియర్ సివిల్ జడ్జి కోర్టు న్యాయవాది వెంకటేశ్వర్లు అన్నారు. ప్రపంచ ఎయిడ్ దినోత్సవంలో భాగంగా గురువారం పట్టణంలోని అర్బన్ హెల్త్ సెంటర్లో మండల న్యాయ సేవా కమిటి ఆధ్వర్యాన అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు హాజరైన న్యాయవాది వెంకటేశ్వర్లు మాట్లాడుతూ హెచ్ఐవిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ సందర్భంగా హెచ్ఐవి వ్యాప్తి చెందడానికి గల కారణాలను వివరించారు. ఈ కార్యక్రమంలో మెట్టు గోవిందరెడ్డి, బ్రహ్మారెడ్డి, జాకబ్ తదితరులు పాల్గొన్నారు.

# రైలు కింద పడి గుర్తు తెలియని వ్యక్తి మృతి

**రాజుపాలెం, డిసెంబర్ 1 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన రాజుపాలెం కోల్డ్ స్టోరేజ్ సమీపంలోని రైల్వేట్రాక్ పై రైలు ఢీకొని ఓ గుర్తు తెలియని వ్యక్తి మృతిచెందిన సంఘటన గురువారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. ఈ సంఘటనపై రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

# పల్నాడు జిల్లాను ఎయిడ్స్ రహిత జిల్లాగా చేయాలి

## : కలెక్టర్ శివశంకర్

**నరసరావుపేట, డిసెంబర్ 1 ప్రభాతవార్త :** పల్నాడు జిల్లాను ఎయిడ్స్ రహిత జిల్లాగా చేయాలని జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ అన్నారు. గురువారం పట్టణంలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా పిఎన్‌సి అండ్ కెఆర్ కళాశాల (నర్సింగ్), ఏపి ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ సంయుక్తంగా భారీ ర్యాలీని కలెక్టర్ ఎల్.శివశంకర్ జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు, ఎన్‌జిఓలు, అధికారులు, సిబ్బందిని ఉద్దేశించి కలెక్టర్ శివశంకర్ మాట్లాడారు. ఎయిడ్స్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలన్నారు. జిల్లాల విభజన తర్వాత తొలిసారిగా ఎయిడ్స్ డే కార్యక్రమాన్ని భారీగా నిర్వహించుకోవడం ద్వారా ప్రజల్లో చైతన్యాన్ని, స్పందనను తీసుకువస్తున్నామన్నారు. ఎయిడ్స్ నివారణకు పని చేస్తూ వ్యాధికి గురైన వారిని సమాజంలో అందరితో పాటు సమానంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పద్మావతి, ఎల్.మధుసూదనరావు, ఎన్‌జిఓ ప్రతినిధులు ఆనంద్‌బెంజిమెన్, డాక్టర్ ఫజల్, దయానిధి, డాక్టర్ గీతాంజలి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**నకరికల్లు, డిసెంబర్ 1 ప్రభాతవార్త :** భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, వారి డిమాండ్లు న్యాయమైనవని సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి శిలార్ అన్నారు. గురువారం కార్మిక సంఘం ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. అనంతరం శిలార్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలు మానుకోవాలని డిమాండ్ చేశారు. వెల్ఫేర్ బోర్డులో నమోదు చేసుకున్న కార్మికులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు. వైఎస్సార్ భీమా, జగనన్న పెళ్ళి కానుకలను లబ్దిదారులు కానటువంటివారికి సంక్షేమ బోర్డు ద్వారా అవి వర్తింపజేయాలని నాయకులు శిలార్‌మసూద్ డిమాండ్ చేశారు.

# పేద ఆర్యవైశ్య విద్యార్థులకు ఉపకార వేతనాల పంపిణీ

**నరసరావుపేట, డిసెంబర్ 1 ప్రభాతవార్త :** పేద ఆర్యవైశ్య విద్యార్థులకు ఉపకార వేతనాల పంపిణీ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. పట్టణంలోని సీతారామస్వామి దేవస్థానంలో వాసవి మిత్ర మండలి ఆధ్వర్యంలో వేతనాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి హాజరయ్యారు. ఉపకార వేతనాలను అందించిన అనంతరం విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. సమాజంలో ఏ కుటుంబమైనా పేదరికం నుండి బయటకు రావాలంటే, ఉన్నతంగా నిలవాలంటే చదువు ఒక్కటే మార్గమన్నారు. స్వయంశక్తితో విద్యార్థులు ఎదగాలన్నారు. లక్ష్యసాధన కొరకు నిరంతర కృషి అవసరమన్నారు. అబ్దుల్ కలాం వంటి మహనీయులను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఇంగ్లాండ్ ప్రధాని రుషి భారతదేశానికి చెందినవారని, ఆయన తన చదువుతోనే ఉన్నతంగా ఎదగడం జరిగిందన్నారు. భారతదేశంలోని విద్యార్థుల కోసం ఆయన ఎన్నో అవకాశాలను కల్పిస్తున్నారని తెలిపారు. ప్రతి ఏడాది భారతదేశంలోని మూడు లక్షల మంది విద్యార్థులకు అవకాశం కల్పించేందుకు ఆయన నిర్ణయించారని, ఆ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. గతంలో విద్యార్థులకు ఇటువంటి భారీ అవకాశాలు ఉండేవి కావన్నారు. రూ.లక్ష లక్షల నుండి రూ.30 లక్షలకు పైగానే సాఫ్ట్‌వేర్‌లు అత్యధిక వేతనాలు తీసుకునేవారు ఉన్నారని తెలిపారు. అటువంటి మంచి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య నాయకులు మిట్టపల్లి రమేష్, ప్రవల్లిక సత్యం , చేగు వెంకటేశ్వరరావు, చిన్ని శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రానికి ఇదేమి కర్మ విజయవంతం చేయాలి


## : డాక్టర్ అరవింద్‌బాబు

**రొంపిచర్ల, డిసెంబర్ 1 ప్రభాతవార్త :** రాష్ట్రానికి ఇదేమి కర్మ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. గురువారం స్థానిక రామిరెడ్డిపేట క్లస్టర్, యూనిట్ ఇన్‌ఛార్జిలతో డాక్టర్ అరవింద్‌బాబు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు 45 రోజుల పాటు కార్యక్రమం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ పాలనను ఎండగట్టాలన్నారు. ప్రజలకు జరుగుతున్న నష్టాన్ని వివరించాలన్నారు. వైకాపా పాలనలో ఏ ఒక్కరూ సంతోషంగా లేరన్నారు. ప్రజలపై పన్నుల భారాన్ని పదేపదే మోపుతున్నారని తెలిపారు. ప్రభుత్వం ప్రజలను నిలువు దోపిడి చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సంక్షేమ పథకాలలోనూ కోత విధిస్తున్నారన్నారు. అర్హులైన పేదలకు అన్యాయం జరుగుతుందన్నారు. టిడిపి నాయకులు తమకు కేటాయించిన గ్రామాల్లో, వార్డుల్లో ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని డాక్టర్ అరవింద్‌బాబు పిలుపునిచ్చారు.



# జిల్లాస్థాయి ఖోఖో పోటీలలో వాగ్దేవి విద్యార్థుల ప్రతిభ

**నరసరావుపేట, డిసెంబర్ 1 ప్రభాతవార్త :** జిల్లాస్థాయి ఖోఖో పోటీలలో వాగ్దేవి జూనియర్ కళాశాల విద్యార్థులు మంచి ప్రతిభ చూపారు. ఖోఖో అసోసియేషన్ ఆధ్వర్యంలో నకరికల్లులోని జెడ్పీహైస్కూల్‌లో నవంబర్ 27న అండర్-18 ఖోఖో పోటీలు జరిగాయన్నారు. పోటీలలో పాల్గొన్న వాగ్దేవి కళాశాల విద్యార్థులు విజేతలుగా నిలిచారన్నారు. గెలుపొందిన విద్యార్థులు డిసెంబర్ 9 నుండి 11 వరకు కర్నూలులో నిర్వహించే జూనియర్ బాల బాలికల అంతర్ జిల్లాల ఖోఖో ఛాంపియన్‌షిప్‌లో పాల్గొంటారని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ రాయల శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ ఒగూరి నాగేశ్వరరావులు తెలియజేశారు. విద్యార్థుల అభినందన కార్యక్రమంలో కోటేశ్వరరావు, కృష్ణారావు, అచ్యుతరావు పాల్గొన్నారు.



# నేడు విజయపురిసౌత్‌లో ఎమ్మెల్యే పీఆర్కే పర్యటన

## పలు అభివృద్ధి కార్యక్రమాలకు భూమిపూజ

**విజయపురిసౌత్, డిసెంబరు 1 ప్రభాతవార్తః** మాచర్ల మండలం విజయపురిసౌత్‌లో శుక్రవారం ప్రభుత్వ విప్, మాచర్ల శాసనసభ్యుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పర్యటించనున్నారు. ఇందులో భాగంగా పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభం, భూమిపూజలు నిర్వహించనున్నారు. ఉదయం 9 గంటలకు లంకమోడులో రామాలయం నిర్మాణానికి శంకుస్థాపన, అనంతరం సాయిబాబా గుడి వద్ద నిర్మించిన సచివాలయం, రైతు భరోసా కేంద్రం, విలేజ్ క్లినిక్ భవనాలను ప్రారంభించనున్నారు. అలాగే మత్స్యకారుల జీవనోపాధికి లాంచీ స్టేషన్ వద్ద చేపపిల్లలను విడుదల చేయనున్నారు.

# గడప-గడపకు సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత వైకాపాదే

## ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు

**నూజెండ్ల, డిసెంబర్1, ప్రభాతవార్త:** జగనన్న పాలనలో అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందిస్తున్నామని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. మండలంలోని తలార్లపల్లి, గొల్లపాలెం గ్రామాల్లో గడప-గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొల్లా ఆయా గ్రామాల్లోని ప్రతి ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు తెలియజేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాలు ఎటువంటి వివక్ష లేకుండా అమలు చేస్తున్నామని చెప్పారు. గ్రామాల్లో ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. తాము అధికారంలోకి వచ్చిన తరువాత నియోజకవర్గంలో అభివృద్ధి జరిగిందన్నారు. వైకాపాపై తెదేపా తప్పుడు ప్రచారం చేస్తుందని విమర్శించారు. కార్యక్రమంలోమండల వైకాపా కన్వీనర్ నక్కా నాగిరెడ్డి, ఎంపిపి మేడం జయరామిరెడ్డి, సర్పంచ్ కొండలు, మార్కెట్‌యార్డు వైస్ ఛైర్మన్ కొమ్మిరిశెట్టి రామారావు, సొసైటీ ఛైర్మన్లు పొట్లపల్లి పిచ్చిరెడ్డి, పారా వెంకటేశ్వర్లు, మాజీ మార్కెట్‌యార్డు ఛైర్మన్ గంధం బాలిరెడ్డి, సర్పంచ్‌లు కంచర్ల బాబు, దాసి శ్రీను, వైకాపా సీనియర్ నాయకులు జెడ్డా రామయ్య, లేళ్ళ అంజిరెడ్డి, నాగేశ్వరరావు, తలారి ఆంజనేయులు, వంగూరి ప్రసాద్, పసువులేటి కొండలు, గాదె నాగార్జునరెడ్డి, హనుమారావు, దగ్గుపాటి మూర్తయ్య, జక్కిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# పేదలపై పన్నులు వేసి వైకాపా దోపిడి చేస్తుంది

## మాజీ ఎమ్మెల్యే జీ.వీ

**వినుకొండ, డిసెంబర్1, ప్రభాతవార్త:** పేదలపై ఇష్టమెచ్చినట్లు పను ్నలు వేసి దోపిడి చేస్తున్న వైకాపాకు ప్రజలు బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని పల్నాడు జిల్లా తెదేపా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు అన్నారు. మండలంలోని పార్వతీపురం, శివాపురం గ్రామాల్లో బాదుడే-బాదుడు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జీ.వీ ఆయా గ్రామాల్లోని ప్రతి ఇంటింటికి వెళ్లి సమస్యలు తెలుసుకున్నారు. వైకాపా ప్రజా వ్యతిరేక విధానాలు ఎండగట్టారు. నిత్యవసర ధరలు, పెట్రోల్, డిజీల్, విద్యుత్ ఛార్జీలు విపరీతంగా పెంచి ఇంటిపన్ను, చెత్తపన్ను అంటూ దోచుకుంటున్నారని ధ్వజమెత్తారు. స్థానిక ఎమ్మెల్యే బొల్లా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడంలో పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో వైకాపా చిత్తు చిత్తుగా ఓడిపోవడం ఖాయమని అన్నారు. కార్యక్రమంలో భాగంగా శివాపురం గ్రామనికి చెందిన 10 కుటుంబాలు జీ.వీ సమక్షంలో టీడీపీలో చేరారు. చేరిన వారిలో కమ్మసాని చిన్న కోటయ్య, లక్ష్మీశెట్టి నారాయణ, పద్మశెట్టి కాశి, కొండూరి చంద్రశేఖర్, గుమ్మడి వెంకటేష్, గుమ్మడి చిన్న వెంకటేష్, పుల్లయ్య తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా జీ.వీ పార్టీలో చేరిన వారికి తెదేపా కండువాలు వేసి ఆహ్వానించారు. కష్టపడి పని చేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో మండల నాయకులు ఆకుమల్ల ఖాసిం, ముత్తినేని ఏడుకొండలు, కర్నాటి వెంకటరెడ్డి, చల్లా ప్రసాద్, రామకోటేశ్వరరావు, రామబ్రహ్మం, వెంకటేశ్వరరెడ్డి, బి. వెంకటేశ్వర్లు, బి. పెద్ద రామాంజనేయులు, ప్రశాంత్, పి. సాయి తదితరులు పాల్గొన్నారు.



# తిరుమల ఇంజనీరింగ్ కళాశాలలో లీగల్ ఎవైర్‌నెస్ కార్యక్రమం

**నరసరావుపేట, డిసెంబర్ 1 ప్రభాతవార్త :** తిరుమల ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం లీగల్ ఎవైర్‌నెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలోముఖ్యఅతిథిగా న్యాయమూర్తి జె.అంజయ్య, రూరల్ ఎస్.ఐ. బాలనాగిరెడ్డి, న్యాయవాదులు అమూల్య, చంద్రశేఖర్, హుస్సేన్, మహేష్, హరీష్ లు హాజరయ్యారు. కార్యక్రమానికి ప్రిన్సిపాల్ డాక్టర్ వై.వి.నారాయణ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ర్యాగింగ్, మాదక ద్రవ్యాలు, అత్యాచారాలు వంటి నేరాలకు ఎలాంటి శిక్షలు పడతాయో తెలియజేశారు. ఇటువంటి సంఘటనలలో నిందితులతో పాటు సహకరించిన వారికి శిక్ష పడుతుందని తెలియజేశారు. కార్యక్రమంలో వివిధ అంశాలపై అవగాహన కల్పించి విద్యార్థులు సన్మార్గంలో నడుచుకోవాలని సూచించారు. అదే విధంగా ఏవైనా ఇబ్బందులు కలిగితే పోలీస్‌శాఖ దృష్టికి తీసుకురావాలన్నారు. దిశయాప్‌ను వినియోగించుకోవాలని కోరారు. ఉన్నత నడవడికతో కళాశాలకు, తల్లిదండ్రులు మంచి పేరు తీసుకురావాలన్నారు.




# మాజీ చైర్మన్ మునగా రమాదేవి సేవలు మరువలేనివి

**దాచేపల్లి, డిసెంబర్ 1, ప్రభాతవార్త:** నగర పంచాయితీ మొట్టమొదటి మాజీ మహిళా ఛైర్‌పర్సన్ మునగా రమాదేవి సేవలు మరువలేనివని నగరపంచాయితీ కమీషనర్ అనిశెట్టి శ్రీవిద్య అన్నారు. నగరపంచాయితీ కార్యాలయంలో గురువారం మునగా రమాదేవి సంతాపసభ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మునగా రమాదేవి అకాల మరణం చాలా బాధకరమని, ఆమె చేసిన సేవలకు గుర్తుగా పట్టణంలో వారి ఫైలాన్ మరియు విగ్రహం ఏర్పాటు గురించి శాసనసభ్యులు కాసు మహేష్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్ళి రమావేవి విగ్రహం ఏర్పాటు చేస్తామని అన్నారు. ఈ కార్యాక్రమంలో కౌన్సిలర్లు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.



# దాచేపల్లి పరమేశ్వరీ వృద్ధాశ్రమంలో ఏం జరుగుతోంది...!

**దాచేపల్లి, డిసెంబర్ 1, ప్రభాతవార్త:** దాచేపల్లి నగరపంచాయితీ పరిధిలోని నాయుడుపేటలో నిర్వహిస్తున్న పరమేశ్వరీ వృద్ధాశ్రమానికి రిజిస్ట్రేషన్ లేదూ...వృద్ధాశ్రమంలో కేవలం ఇద్దరంటే ఇద్దరే కాని వృద్ధాశ్రమం నడుపుతున్నామంటూ వసూళ్ళు..తాజాగా ఇద్దరు వృద్దులలో దామరచర్లకు చెందిన గుండ్రెడ్డి అచ్చమ్మ గత రెండు రోజులుగా అనారోగ్యంతో కోమాలోకి పోవడంతో వారి బంధువులు గురువారం ఆమెను తీసుకొని వెళ్ళేందుకువచ్చారు. అయితే ఈ ఆశ్రమంలో అచ్చమ్మ వద్ద 3శవర్ల నాంతాడు ,50వేల నగదు అకౌంటులో 1లక్ష రూపాయలు డ్రా చేసారని వృద్దురాలి బంధువులు ఆశ్రమ నిర్వహకులని అడుగగా మా దగ్గరకు ఏమి తీసుకురాలేదని మాకు సంబంధం లేదని అనడంతో వృద్దురాలి అకౌంటు దామరచర్లలో వుండగా స్టేట్‌మె ంటులో ఇకలక్ష రూపాయలు ఉపసంహరణ జరిగినట్లు వారు తెలిపారు. ఎట్టకేలకు వృద్దురాలి బంధువులకు 50వేలు ఇస్తామని ఒప్పందం కుదుర్చుకొని 35వేలు ముట్టచెప్పి తరువాత 5వేలు ఇస్తామనడంతో కోమాలో వున్న వృద్దురాలిని దామరచర్ల తీసుకొని పోవడం జరిగింది. ఎటువంటి నియమ నిబంధనలు లేకుండా ఆశ్రమం నడుపుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని స్దానిక ప్రజలు వాపోతున్నారు.



# మున్సిపల్ వైస్ చైర్మన్ బడేజాని ఆధ్వర్యాన మాలదారులకు సద్ధి

**గురజాల, డిసెంబరు 1 ప్రభాతవార్తః**

మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ బడేజాని ఆధ్వర్యాన గురువారం పట్టణంలో మాలదారులకు సద్ది కార్యక్రమం నిర్వహించారు. పట్టణంలోని శ్రీవాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో ఈ సేవా కార్యక్రమం జరిపారు. శ్రీ అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యాన 23వ వార్షికోత్సవంలో భాగంగా మాలదారులకు సద్దిని ఏర్పాటు చేస్తున్నారు. ఈ సేవా కార్యక్రమానికి దాతలు తమవంతు సహకారం అందించాలని వైస్ చైర్మన్ బడేజాని, కమిటి సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో ఆకుల నాని, పుల్లారావు, సుబ్బారావు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే శివకుమార్‌కు కృతజ్ఞతలు తెలిపిన యార్డు చైర్‌పర్సన్ సీత

**తెనాలి, డిసెంబర్ 1, ప్రభాతవార్త :** వ్యవసాయ మార్కెట్ యార్డు నూతన ఛైర్‌పర్సన్‌గా ప్రమాణ స్వీకారం చేయనున్న అవుతు సీత నగేష్‌రెడ్డి గురువారం వైసిపి కార్యాలయంలో ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్‌ను కలసి, పుష్పగుచ్ఛం అందించి కృతజ్ఞతలు తెలిపారు. బాధ్యతలు చేపట్టాక పదవికి వన్నె తీసుకురావాలని ఎమ్మెల్యే కోరారు. పలువురు వైసిపి నాయకులు అభినందనలు తెలిపారు.



## గీతాజయంతి ఉత్సవం పోస్టర్ ఆవిష్కరణ

**మంగళగిరి, డిసెంబర్ 1, ప్రభాతవార్త :** మంగళగిరి బాపూజీ విద్యాలయం కళా ప్రాంగణంలో 3వ తేదిన గీతా జయంతిని పురస్కరించుకొని విద్యాలయం ఆధ్వర్యంలో జరిగే గీతా యజ్ఞం, పారాయణంకు సంబంధించిన పోస్టర్స్‌ను ఆవిష్కరించారు. ముఖ్యఅతిధిగా బాపూజీ ఎడ్యుకేషనల్ అకాడమీ చైర్మన్ యర్రాకుల తులసీరామ్ హాజరై పోస్టర్స్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ విద్యార్థులకు గీతా జ్ఞానం అందజేయాలని ఉద్దేశ్యంతో గీత యజ్ఞము, పారాయణం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇస్కాన్ ప్రతినిధి రామ్ మూరారి దాస్ ఆధ్వర్యంలో గీతా పారాయణం యజ్ఞం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు, విద్యార్థి తల్లిదండ్రులకు చిన్న భగవద్గీతలను వితరణ చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో అకాడమీ సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ యర్రాకుల సుజాత, అడ్మిన్ పి.ఆనందరావు, ప్రిన్సిపాల్ ఆవుల సుబ్బారావు, హెచ్ఎం శ్రీనివాసరావు, కమిటీ మెంబర్ ఝాన్సీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.




## పిజిఎమ్ చిల్డ్రన్స్‌హోమ్ విద్యార్థులకు అన్నదానం

**తాడేపల్లి, డిసెంబర్ 1, ప్రభాతవార్త :** మంగళగిరి-తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలోని ఆత్మకూరు పిజిఎమ్ చిల్డ్రన్స్ హోమ్ ఆశ్రమ విద్యార్థులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఎన్నారై కళ్యాణ్ చక్రవర్తి తనయుడు విభవరామ్ జన్మదినోత్సవం సందర్భంగా ఆయన ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో గురువారం పిజిఎమ్ చిల్డ్రన్స్ హోమ్ ఆవరణలో జరిగిన కార్యక్రమంలో కేక్ కట్ చేసి విద్యార్థులకు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అవసరమైన సబ్బులు, పేస్టులు, కొబ్బరినూనె, పౌడర్‌తో పాటు మరో ఐదు రకాల వస్తువులను అందజేశారు. కార్యక్రమంలో మంగళగిరి ప్రెస్‌క్లబ్ ప్రధాన కార్యదర్శి బి.దయాకర్, బియ్యపు శ్రీను, ఎన్.శంకర్, రాజేష్, కళ్యాణ్, మహేష్, మధు, సాయిచంద్, ఫౌండర్ జాలాది మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## మాచర్ల యువకుడు సాహసయాత్ర

### ద్విచక్రవాహనంపై చైనా బోర్డర్ వరకు - 7400 కి.మీ.లు ప్రమాణం

**మాచర్ల, డిసెంబరు 1 ప్రభాతవార్త:** మాచర్ల పట్టణానికి చెందిన ఓ యువకుడు సాహసయాత్ర చేశాడు. చలిని సైతం లెక్కచేయకుండా 7400 కి.మీ.లు బైకుపై తిరిగేసి వచ్చాడు. పట్టణానికి చెందిన జవ్వాజి మణికంఠకు బైకుపై దూర ప్రాంతాలకు వెళ్లడం చాలా ఇష్టం. ఈ ఇష్టంతో భాగంగా తన ద్విచక్రవాహనంమైన హెచ్ఎఫ్ డీలక్స్ 100 సీసీపై చైనా బోర్డర్ అయిన లడక్ వరకు వెళ్లివచ్చాడు. 22 రోజుల్లో ఈ సాహసయాత్రను పూర్తి చేసి అందర్ని ప్రశంసలు అందుకున్నారు. గురువారం ప్రభుత్వ విప్, మాచర్ల శాసనసభ్యుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి తన కార్యాలయంలో ఆ యువకుడ్ని అభినందించి ప్రశంసించారు.



## సెలవు పెట్టిన మున్సిపల్ చైర్మన్ కిషోర్

### చైర్మన్‌గా రఘురామిరెడ్డికి బాధ్యతలు

**మాచర్ల, డిసెంబరు 1 ప్రభాతవార్త:** మాచర్ల పురపాలక సంఘ చైర్మన్ తురకా కిషోర్ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నానని పేర్కొంటూ గురువారం లిఖిత పూర్వకంగా మున్సిపల్ కమిషనర్ రమణబాబుకు సెలవు పత్రం అందించారు. కాగా చైర్మన్‌గా బోయ రఘురామిరెడ్డి పేరును సూచించారు. ప్రస్తుతం రఘురామిరెడ్డి మున్సిపల్ వైస్ చైర్మన్‌గా కొనసాగుతున్నారు. చైర్మన్ ఎన్నికపై శుక్రవారం పురపాలకసంఘంలో సమావేశం నిర్వహించనున్నారు. రఘురామిరెడ్డి చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టడం లాంఛనమే అనిపిస్తోంది. అయితే ఎన్నికల ఒప్పందంలో భాగంగానే కిషోర్ సెలవుపై వెళ్తున్నారని, తదుపరి రఘురామిరెడ్డి చైర్మన్‌గా బాధ్యతలు తీసుకుంటారని వైసీపీ శ్రేణులు చెబుతున్నాయి. కాగా కిషోర్ 14 నెలలపాటు మున్సిపల్ చైర్మన్‌గా బాధ్యతలు నిర్వర్తించారు.



## యరపతినేని ఆర్థికసాయం

**గురజాల, డిసెంబరు 1 ప్రభాతవార్త:** పట్టణంలోని జీపీసీ కాలనీకి చెందిన కత్తి రవి ఇటీవల కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. విషయం తెలుసుకున్న మాజీ శాసనసభ్యుడు యరపతినేని శ్రీనివాసరావు గురువారం రవి ఇంటికి వెళ్లి పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. తన సొంత నగదు రూ. 10 వేలను రవికి ఆర్థికసాయంగా అందించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు పాల్గొన్నారు.



## దేశంలో నుండి ఎయిడ్స్ పూర్తిగా తరిమేద్దాం : ఉమాదేవి

**బెల్లంకొండ, డిసెంబర్ 1 ప్రభాతవార్త :** రాష్ట్రం నుండి కాకుండా దేశం నుండి కూడా ఎయిడ్స్ అనే మహమ్మారిని పూర్తిగా తరిమివేయాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ బి.ఉమాదేవి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రపంచాన్ని సర్వనాశనం చేసిన మహమ్మారి ఎయిడ్స్ వ్యాధి ఆ మహమ్మారి భారిన పడి సుమారు నాలుగు కోట్ల మంది మరణించారని, అందులో ఎక్కువ శాతం 15 సంవత్సరాల నుండి 25 సంవత్సరాల మధ్య వయస్సువారేనన్నారు. కాబట్టి సమాజంలో ఎవరూ ఎయిడ్స్ వ్యాధి భారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ఎయిడ్స్ వ్యాధికి నివారణే కాని నిర్మూలన లేదన్నారు. కాబట్టి ఎయిడ్స్ వ్యాధిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి జీవించాలన్నారు. ఎయిడ్స్ బారిన పడిన వారిని దూరం చేయకుండా ఆదరించాలని, ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని తెలియజేవారు. అనంతరం సైన్స్ అధ్యాపకులు విద్యార్థినీ విద్యార్థులకు ఎయిడ్స్ వ్యాధి ఎలా వస్తుంది, ఎయిడ్స్ వ్యాధి రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలియజేశారు. బెల్లంకొండ గ్రామంలో ప్రజలను చైతన్యపరచుటకు గ్రామ పుర వీధులలో భారీ ర్యాలీ నిర్వహించి బెల్లంకొండ ప్రధాన కూడలిలో మానవహారంగా ఏర్పడి ప్రజలను చైతన్యపరచడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎస్.కె.రిజ్వాన్, సీనియర్ అధ్యాపకులు కె.కవిత, సి.హెచ్.శారదాదేవి, ఆర్.ఆదిత్య, షేక్.రహీం, వై.రమేష్‌బాబు, టి.రమేష్, జేఎల్ సులోచన, జి.కుసుమకుమారి, ఎ.రత్నకుమారి, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.




## నష్టపోయిన రైతులను ఆదుకుంటాం

### - తాళ్ళచెరువులో సిక్సర్ విత్తనాలతో నష్టపోయిన రైతులతో సమావేశం - జిల్లా కలెక్టర్ శివశంకర్

**అచ్చంపేట, డిసెంబర్ 1 ప్రభాతవార్త :** నకిలీ విత్తనాల వల్ల నష్టపోయిన రైతులను ఖచ్చితంగా ఆదుకుంటామని జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ అన్నారు. అచ్చంపేట మండలం తాళ్ళచెరువు గ్రామంలో గంగా కావేరి కంపెనీ సిక్సర్ రకం విత్తనాలు వేసి నష్టపోయిన రైతులతో పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావుతో కలిసి పాల్గొన్నారు. సిక్సర్ రకం విత్తనాల వల్ల నష్టపోయిన రైతుల ఆవేదన తెలుసుకున్నారు. సిక్సర్ విత్తనాలు, అవి నాటిన పొలాలను ఎమ్మెల్యే నంబూరు శంకరరావుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నష్టపోయిన ప్రతి రైతుకు న్యాయం జరిగేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. చర్యల్లో భాగంగా సీడ్స్ సప్లయర్స్, కంపెనీ ప్రతినిధులు విత్తనాలు తయారు చేసిన సమయంలో టెస్ట్ చేసిన సంబంధిత అధికారులు అందరికీ నోటీసులు పంపుతున్నట్లు తెఉలిపారు. వారంలోగా కంపెనీ ప్రతినిధులు రైతులతో సమావేశం ఏర్పాటు చేసి చర్చలు జరుపుతామన్నారు. మరో వైపు విత్తనాల క్వాలిటీని నిర్ధారించేందుకు డీఎన్ఏ అనాలసిస్‌కు పంపుతున్నట్లు చెప్పారు. డిఎన్ఏ రిపోర్ట్ రాగానే మరోసారి రైతులను కంపెనీ ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేస్తామన్నారు. అవసరమైతే వ్యవసాయశాఖామంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డి, జలవనరులశాఖామంత్రి అంబటి రాంబాబు, ఎమ్మెల్యే నంబూరు శంకరరావుల సహకారంతో కంపెనీపై తగిన చర్యలు తీసుకుంటామన్నారు.

**ఎకరానికి రూ.50 వేలు నష్టపరిహారం కావాలి : రైతులు**

ఎండకుక, వానకు తడుస్తూ పస్తులుంటూ మా పిల్లల భవిష్యత్తు కోసం ఎంతో కష్టపడుతున్నామని తాళ్ళచెరువు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. కానీ సిక్సర వంటి నకిలీ విత్తనాల వల్ల రైతులు కుదేలవుతున్నారన్నారు. దీని వల్ల అన్నదాతలు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. తాము ఎకరానికి రూ.50 వేల వరకు నష్టపోయామని, అధికారులు, ప్రభుత్వం తగిన చర్యలు తీసుకొని వెంటనే నష్టపరిహారం అందించాలని కోరారు. రైతుల కష్టాలకు కారణమైన గంగా కావేరి కంపెనీపై తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తమకు న్యాయం జరక్కపోతే ఆత్మహత్యలే శరణ్యమని ఆవేదన వ్యక్తం చేశారు.


పంటలను పరిశీలిస్తున్న కలెక్టర్ ఎల్.శివశంకర్

**రైతుల కోసం అవసరమైతే సిఎంను కలుస్తా : ఎమ్మెల్యే శంకరరావు**

తమ నియోజకవర్గంలో రైతులకు అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకోనని పెదకూరపాడు శాసనసభ్యులు శంకరరావు అన్నారు. అవసరమైతే ముఖ్యమంత్రిని కలిసి పరిస్థితిని వివరిస్తానన్నారు. ఏం జరిగినా తన మద్దతు రైతులకే అన్న ఎమ్మెల్యే కావేరి సిక్సర్ రకం విత్తనాలతో రైతులను ఇబ్బంది పెడుతున్న వారిని వదిలిపెట్టబోనని స్పష్టం చేశారు. సిక్సర్ రకం విత్తనాల వల్ల ఎకరానికి రూ.50 వేల వరకు నష్టం జరిగిందని, రైతుల కన్నీళ్ళు చూస్తుంటే చాలా బాధగా ఉందన్నారు. కలెక్టర్ కూడా ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకొని బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. రైతు బిడ్డగా వారి కష్టాలు తనకు బాగా తెలుసునని వారికి న్యాయం చేసేందుకు తనవంతు కృషి చేస్తానని చెప్పారు.

## ప్రభుత్వం చేస్తున్న మహాయజ్ఞాన్ని ప్రజలే పూర్తి చేయాలి

**అచ్చంపేట, డిసెంబర్ 1 ప్రభాతవార్త :** ప్రతి ఒక్కరికి సొంతిల్లు ఉండాలన్న ధ్యేయంతో ప్రభుత్వం పని చేస్తుందని పల్నాడు జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ అన్నారు. అచ్చంపేట మండలం పెదపాలెంలో రెండవ విడత మంజూరైన జగనన్న కాలనీల్లో ఇళ్ళ నిర్మాణాలకు జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్, ఎమ్మెల్యే నంబూరు శంకరరావు కలిసి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శివశంకర్ మాట్లాడుతూ ప్రభుత్వం చేస్తున్న మహాయజ్ఞానికి ప్రజలు పూర్తి మద్దతు ఇచ్చి సొంతింటి కల తీర్చుకోవాలని సూచించారు. ఇళ్ళ నిర్మాణం పూర్తయ్యే వరకు విద్యుత్‌శాఖ, హౌసింగ్, ఇరిగేషన్, ప్లానింగ్ అధికారులు అందరూ అందుబాటులో ఉంటారని చెప్పారు. చిన్న చిన్న కష్టాలు ఎదురైనా సొంతింట్లో గృహ ప్రవేశం చేసినప్పుడు వచ్చే ఆనందం దేనికి సాటిరాదన్నారు. అందుకే ప్రతి ఒక్కరూ ఇల్లు కట్టుకోవాలని సూచించారు. అవసరమైతే మహిళా గ్రూపుల ద్వారా లోన్ సౌకర్యం కూడా కల్పిస్తామన్నారు.

**పేదల సొంతింటి కల సాకారం చేస్తున్న జగనన్న : ఎమ్మెల్యే నంబూరు శంకరరావు**

దేశంలో ఎక్కడా లేని విధంగా పేదలకు సొంతింటి కల తీర్చే మహాయజ్ఞం చేస్తున్నది సిఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అని పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అన్నారు. పెదపాలెంలో ఇప్పటికే 280 ఇళ్ళు మంజూరు చేయడం జరిగిందన్నారు. రెండ విడతలో 102 ఇళ్ళు రావడం జరిగిందన్నారు. శంఖుస్థాపన చేసుకుంటున్న ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలియజేశారు. పెదకూరపాడు నియోజకవర్గంలో ఇప్పటివరకు 12 వేలకు పైగా స్థలాలు ఇవ్వడం జరిగిందన్నారు. గత ప్రభుత్వంలో ఇన్ని స్థలాలు ఇచ్చారా అని ప్రశ్నించారు. నామమాత్రంగా ఇచ్చినా అవి ఆ పార్టీ నాయకులు, జన్మభూమి కమిటీలు తీసుకున్నాయన్నారు. కానీ తమ ప్రభుత్వ హయాంలో పార్టీలు చూడకుండా, కులాలు చూడకుండా అర్హులందరికీ సొంతిల్లు ఉండాలనే ధ్యేయంతో పని చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వాలు ఇచ్చిన స్థలాల్లో ఇప్పటివరకు కనీసం రోడ్డు, కరెంట్ కూడా లేదన్నారు. కానీ సిఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి నిక్కచ్చిగా రోడ్లు, కరెంట్, నీటి సౌకర్యం కల్పిస్తున్నారన్నారు. ప్రతి అక్క చెల్లెమ్మలకు సొంతిల్లు రూపంలో రూ.10 లక్షల విలువైన ఆస్తి ఇస్తున్నారన్నారు. సిఎం జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్న మహాయజ్ఞంలో అధికారులు కూడా ప్రజలకు సహకరిస్తున్నారన్నారు. వారి సహకారాన్ని, వచ్చిన మంచి అవకాశాన్ని వినియోగించుకోవాలని, సొంతిల్లు నిర్మించుకోవాలని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు కోరారు.



## టిడిపి ఆధ్వర్యంలో పేదలకు ఉచిత భోజనం

**సత్తెనపల్లి, డిసెంబర్ 1 ప్రభాతవార్త :** పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద మాజీ ఎమ్మెల్యే వై.వి.ఆంజనేయులు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్ గురువారం 75వ రోజు కొనసాగింది. పట్టణంలోని పేదలకు, కూలీలకు, అన్న క్యాంటీన్ వద్ద ఉచితంగా భోజనం అందించారు. ఈ అన్న క్యాంటీన్ పేదల ఆకలి తీర్చుతుందని పలువురు పేదలు, కూలీలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



## ప్రాథమిక హక్కులు బాధ్యతలు అనే అంశంపై పోటీలు

**సత్తెనపల్లి, డిసెంబర్ 1 ప్రభాతవార్త :** పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలికలకు గురువారం ప్రాథమిక హక్కులు, బాధ్యతలు అనే అంశంపై ఎస్ ఏ రైటింగ్ పోటీలు నిర్వహించారు. మండల న్యాయసేవాధికార కమిటీ చైర్మన్, సత్తెనపల్లి సీనియర్ సివిల్ జడ్జి డి.నాగ వెంకటలక్ష్మి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సత్తెనపల్లి ప్యానల్ న్యాయవాది దివ్వెల శ్రీనివాసరావు, పారా లీగల్ వాలంటీర్ షేక్.సుభాని తదితరులు పాల్గొన్నారు.



## నారా లోకేష్‌ను కలిసిన కార్తీక్

**సత్తెనపల్లి, డిసెంబర్ 1 ప్రభాతవార్త :** సత్తెనపల్లి పట్టణ తెలుగుయువత నాయకులు నాగం కార్తీక్ గురువారం ఉండవల్లిలోని నారా లోకేష్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కార్తీక్ నారా లోకేష్‌కు పుష్పగుచ్ఛం అందజేసి దుశ్శాలువాతో సత్కరించారు. అనంతరం పట్టణంలోని పలు విషయాలపై చర్చించారు.



## 9న జిల్లా అండర్-14,16 అథ్లెటిక్స్ ఎంపికలు

**గుంటూరు స్పోర్ట్స్, డిసెంబర్ 1, ప్రభాతవార్త :** అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆఫ్ గుంటూరు జిల్లా ఆధ్వర్యంలో ఈనెల 9వ తేదిన స్థానిక బి.ఆర్.స్టేడియంలో జిల్లా అండర్-14,16బాలబాలికల అథ్లెటిక్స్ మీట్ కం ఎంపికలు జరుగుతాయని జిల్లా అథ్లెటిక్స్ సంఘం కార్యదర్శి జి.వి.ఎస్.ప్రసాద్ తెలిపారు. ఈ ఎంపికల నుంచి జిల్లా అథ్లెటిక్స్ జట్టును ఎంపిక చేసి జనవరి 12-14వ తేదీల్లో బీహార్‌లోని పాట్నాలో జరిగే 18వ జాతీయ అంతర్ జిల్లాల జూనియర్ అథ్లెటిక్ పోటీలకు పంపుతారని తెలిపారు. ఈ ఎంపికల్లో పాల్గొనదలచిన క్రీడాకారులు 9వ తేది ఉదయం 9గంటలకు తమ వయసు, ఆధార్‌కార్డు పత్రాలతో బి.ఆర్.స్టేడియంలో రిపోర్టు చేయాలని కోరారు.

## ప్రపంచ ఎయిడ్స్‌దినోత్సవంపై అవగాహన

**గుంటూరు విద్య, డిసెంబర్ 1, ప్రభాతవార్త :** అంతర్జాతీయ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా స్కోప్ ఫౌండేషన్ డాక్టర్ డి.కొండలరావు ఆధ్వర్యంలో గురువారం శ్రీ ప్రోలయ హైస్కూల్, నంబూరు గ్రామంలో ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా 8,9,10తరగతుల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. పాఠశాల పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు ఈమని ప్రతాపరెడ్డి ఆర్థికసాయంతో బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమానికి పాఠశాల ఇన్‌చార్జి హెడ్మాస్టర్ ప్రసాదరావు అధ్యక్షత వహించారు. నంబూరు గ్రామ సర్పంచ్ నంబూరు జ్యోతి హైస్కూల్ ఓల్డ్ స్టూడెంట్ అధ్యక్షుడు ప్రతాపరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ మధిర ఫౌండేషన్ చైర్మన్ ఎం.మధిర శేషయ్యలు ముఖ్యఅతిథులుగా హాజరై ఎయిడ్స్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. టీచర్స్ ప్రసాదరావు, వసంతరావు, కొండయ్యలు పాల్గొన్నారు. విద్యార్థులు కూడా ఎయిడ్స్‌పై మాట్లాడారు. సర్పంచ్‌లు అక్కారావు, నంబూరు జ్యోతి మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి ఎయిడ్స్ మీద అవగాహన కలిగి ఉండడం మంచిదన్నారు. ఈ కార్యక్రమం ఏర్పాటుచేసిన స్కోప్ ఫౌండేషన్ వారిని అభినందించారు.



## ప్రజల్ని మభ్యపెట్టేందుకే పోలవరం సందర్శన డ్రామా

### - రాష్ట్ర జలవనరులశాఖామంత్రి అంబటి రాంబాబు

**సత్తెనపల్లి, డిసెంబర్ 1 ప్రభాతవార్త :** తెలుగుదేశంపార్టీ మరో చౌకబారు ఎత్తుగడకు సిద్ధమైందని వందల వేల మందితో పోలవరం సందర్శించాలనుకోవడం ప్రజలను మభ్యపెట్టేందుకే ఈ సరికొత్త డ్రామా అని రాష్ట్ర జలవనరులశాఖామంత్రి అంబటి రాంబాబు విమర్శించారు. గురువారం నియోజకవర్గ కేంద్ర కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలుగుదేశంపార్టీ పోలవరం దగ్గరలో ఏర్పాటు చేస్తున్న బహిరంగ సభలో చంద్రబాబు ఈ మూడు ప్రశ్నలకు సమాధానాలు చెప్పాలని, సమాధానం ఇవ్వకుండా దాటవేసే ధోరణి అవలంభించకూడదన్నారు. విభజన చట్టంలో కేంద్ర ప్రభుత్వ నిధులతో కేంద్రమే నిర్మించాలని ఉన్నా కేంద్ర ప్రభుత్వ నిధులతో రాష్ట్ర ప్రభుత్వమే ఆలస్యం కాకుండా పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం చేస్తామని ప్రకటించిన మాట నిజం కాదా అని ప్రశ్నించారు. 2018 లోగా కుడి, ఎడమ కాలువలకు పోలవరం ప్రాజెక్ట్ నుంచి నీటిని విడుదల చేస్తామని అసెంబ్లీలో బిల్లులు చరిసి సవాలు చేసిన మాట నిజం కాదా అన్నారు. ఎందుకు సకాలంలో పూర్తి చేయలేకపోయారని దుయ్యబట్టారు. కాపర్ డ్యామ్ నిర్మించకుండా అసంపూర్తిగా వదిలేసి డయాఫ్రమ్ వాల్ ఎలా నిర్మించారని, ఇది చారిత్రక తప్పిదమని దీనికి సమాధానం చెప్పాలన్నారు. పోలవరం ప్రాజెక్ట్ వద్ద బహిరంగ సభకు అనుమతి లేదని, ఆ పార్టీ నాయకులు సందర్శించాలనుకుంటే అనుమతి తీసుకొని సందర్శించవచ్చన్నారు. అయితే వందల వేల మందితో వెళ్ళి ఘర్షణ వాతావరణాన్ని సృష్టించాలనుకుంటున్నారని విమర్శించారు. ఈ సమావేశంలో మున్సిపల్ నాయకులు చల్లంచర్ల సాంబశివరావు, వైస్ ఛైర్మన్ షేక్.నాగూర్‌మీరాన్, కౌన్సిలర్ అచ్యుత శివప్రసాద్, కోడిరెక్క దేవదాసు, సహారా మౌలాలి, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



## పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేత

**అచ్చంపేట, డిసెంబర్ 1 ప్రభాతవార్త :** స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థినీ విద్యార్థులకు గురువారం పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు విద్యా జ్యోతి స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకొని పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో మంచి మార్కులు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ తుమ్మ విజయప్రతాపరెడ్డి, ఎంపిపి భూక్య రజనీబాయ్ కృష్ణా నాయక్, శ్రీసాయిరెడ్డి, మండల వైకాపా కన్వీనర్ చిలక చంద్రయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, వైకాపా నాయకులు పాల్గొన్నారు.



## ప్లాస్టిక్ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ సహకరించాలి : కమిషనర్

**సత్తెనపల్లి, డిసెంబర్ 1 ప్రభాతవార్త :** ప్లాస్టిక్ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ సహకరించాలని మున్సిపల్ కమిషనర్ కె.షమ్మీ అన్నారు. ప్లాస్టిక్ ఓ పెద్ద భూతంలా దాపరించిందని, దీని అంతానికి ప్రతి ఒక్కరూ తమవంతు బాధ్యతగా సహకరించాలన్నారు. గురువారం గార్లపాడు బస్టాండ్ సెంటర్‌లో మున్సిపల్ కమిషనర్ షమ్మీ వ్యాపారులకు, ప్రజలకు పలు సూచనలు చేశారు. ప్లాస్టిక్ వస్తువులను, సంచులను, గ్లాసులను వినియోగించరాదన్నారు. వ్యాపారులు ప్లాస్టిక్ కవర్లను వినియోగిస్తే చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ ప్లాస్టిక్ నిషేదంలో శానిటరీ సెక్రటరీలకు, వాలంటీర్లు, పట్టణ ప్రజలు, మున్సిపల్ అధికారులు, ఛైర్‌పర్సన్, కౌన్సిలర్లు ప్రతి ఒక్కరూ సహకరించాలని కమిషనర్ షమ్మీ కోరారు.



## వేడి నీటి బకెట్లో పడి చిన్నారికి తీవ్ర గాయాలు

**బెల్లంకొండ, డిసెంబర్ 1 ప్రభాతవార్త :** వేడి నీటి బకెట్లో పడి నాలుగేళ్ళ చిన్నారి తుడుం దినేష్ తీవ్రంగా గాయపడిన సంఘటన మండలంలోని చంద్రాజుపాలెం గ్రామంలో గురువారం చోటు చేసుకుంది. స్నానానికి తల్లి తిరుపతమ్మ బక్కెట్లో హీటర్ ద్వారా వేడి నీళ్ళు సిద్ధం చేస్తుండగా ఆటలాడుకుంటున్న చిన్నారి దినేష్ ప్రమాదవశాత్తు వేడి నీటి బక్కెట్లో పడిపోయాడు. ఈ సంఘటనలో చిన్నారి 80 శాతం శరీర భాగాలు కాలిపోయాయి. చిన్నారి కుటుంబసభ్యులు మెరుగైన చికిత్స నిమిత్తం గుంటూరు జిజిహెచ్‌కు తరలించారు.

